నీలగిరి నిత్యపద్యం
ఆటవెలది

సూర్యవందనమ్ము సూత్రానుగుణముగ
చేయుటెల్ల మనకు చేటుగాదు
నాసనములు వేయ నారోగ్య సౌఖ్యమ్ము
మరచిపోకుమయ్య మానవుండ

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు


RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 184 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 13-10-2025 పేజీలు - 8 | వెల: రూ. 5.00




## బీహార్‌లో ఎన్డీయే సీట్ల పంపకాలు ఖరారు..

### జేడీయూ, బీజేపీ చెరో 101 స్థానాల్లో పోటీ

- బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు కుదిరిన ఎన్‌డీఏ సీట్ల పంపకం
- ఎల్‌జేపీకి 29, ఆర్‌ఎల్‌ఎం, హెచ్‌ఎఎంలకు చెరో ఆరు స్థానాలు
- సీట్ల పంపకాలపై నేడు ప్రతిపక్ష పార్టీల సమావేశం

పాట్నా -అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఎన్‌డీఏ భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల పంపకాలు పూరయ్యాయి. బీహార్‌లోని 243 అసెంబ్లీ స్థానాలకు సీట్ల షేరింగ్ ఫార్ములా ఖరారైంది. ఆదివారం నాడిక్కడ జరిగిన ఉన్నత స్థాయి సమావేశం అనంతరం అధికారిక ప్రకటన వెలువడింది. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధికారికంగా సామాజిక మాధ్యమంలో ఇందుకు సంబంధించిన వివరాలు

-మిగతా 2 లో



## పుంజుకున్న రియల్ రంగం

- రాష్ట్రంలో నిర్మాణ రంగ వృద్ధిరేటు 11.97 శాతం పెరుగుదల
- మూడు నెలల్లో ఏఐ సిటీకి భూమి పూజ
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్-అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగం 2024-25లో గణనీయమైన వృద్ధి రేటు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలెప్ మెంట్ కౌన్సిల్(నారెడ్కో) తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో హైటెక్స్‌లో నిర్వహిస్తున్న '15వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో'లో ఆయన ఆదివారం పాల్గొని ప్రసంగించారు. '2024-25లో రియల్ ఎస్టేట్, వ త్తిపరమైన సేవల రంగం 15.4 శాతం వ ద్ధి రేటును నమోదు చేసింది. 11.97 శాతం వ ద్ధి రేటుతో నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ. 80వేల కోట్లకు పైగా సమకూర్చింది. స్టేట్ సర్వీసెస్ జీఎస్ డీపీలో ఈ రెండు

-మిగతా 2 లో



## దామన్న కుటుంబానికి అండగా ఉంటాం

### ఎస్సారెస్పీ-2కు మాజీమంత్రి దామోదర్‌రెడ్డి పేరు

- 24 గంటల్లోగా జీవో జారీ
- దామోదర్రెడ్డి తన జీవితమంతా ప్రజలకే అర్పించాడు
- తన వారసత్వం నుండి వచ్చిన ఆస్తులను ప్రజల కోసం కరగదీశాడు
- భవిష్యత్తులో సర్వోత్తమ్ రెడ్డికి అవకాశం కల్పిస్తాం
- దామోదర్ రెడ్డి సంతాప సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): శ్రీరాం సాగర్ రెండో దశకు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు 24 గంటల్లోగా దీనికి సంబంధించిన జీవో కూడా జారీ చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో ఆదివారం జరిగిన దామోదర్ రెడ్డి సంతాప సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరు అయి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అంతకంటే ముందు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఎస్సారెస్పీ-2 దశకు దామోదర్ రెడ్డి పేరు పెట్టడాన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం తెలుపవని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సారెస్పీ 2 దశకు దామోదర్ రెడ్డి పేరు పెట్టడమే ఆయనకు ఇచ్చిన అసలైన నివాళులు అంటూ ఆయన చెప్పుకొచ్చారు. అంతేకాదు ఆయనత్యాగాలు గౌరవాన్ని గుర్తిస్తాయని తెలిపారు. దామోదర్రెడ్డి మృతి చెందడం

-మిగతా 2 లో



## భయపడం

- అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోంది
- అధిక సుంకాలపై చైనా మండిపాటు

బీజింగ్ అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): తమ ఉత్పత్తులపై మరో వంద శాతం సుంకాలు విధిస్తానంటూ అమెరికా అధ్యక్షు డు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై చైనా మండిపడింది. అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని ఆరోపిస్తూ దాని ఉడత ఊపులకు భయపడే ప్రశ్నే లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. బీజింగ్‌తో కలిసి నడవా లని అనుకుంటే

-మిగతా 2 లో

## పాక్-అప్ఘన్ ఘర్షణలు తీవ్రం




- 9 అఫ్ఘన్ సెక్యూరిటీ పోస్టులపై పాక్ పట్టు
- 58 మంది పాక్ సైనికులను చంపామన్న అఫ్ఘన్
- ఐసిస్‌కు పాక్ ఆశ్రయమిస్తున్నదని ఆరోపణ

ఇస్లామాబాద్

పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్‌ల మధ్య సాయుధ ఘర్షణలు తీవ్రమవుతున్నాయి. సరిహద్దు ప్రాంతాల్లో అఫ్ఘనిస్థాన్ దళాలు ముందస్తు హెచ్చరిక లేకుండా దాడులకు పాల్పడ్డాయని, దీనికి ప్రతీకారంగా తాము 19 అఫ్ఘన్ మిలిటరీ పోస్టులను, ఉగ్రవాద శిబిరాలను స్వాధీనం చేసుకున్నామని పాకిస్థాన్ చెప్పింది. దీనికి తాలిబన్ ప్రభుత్వం స్పందిస్తూ, తాము జరిపిన ప్రతీకార దాడుల్లో 58 మంది పాక్ సైనికులు మరణించారని, 30 మంది సైనికులు గాయపడ్డారని తెలిపింది. ఆదివారం తాము చేసిన ప్రతీకార దాడులు విజయవంతమయ్యాయని ఆ దేశ రక్షణ శాఖ పేర్కొంది. పాక్‌కు దీటుగా బదులిస్తాయని హెచ్చరించింది. ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలోని అంగూర్ అడ్డా, బజౌర్, కుర్రం, దిర్, చిత్రాల్‌బీ బలూచిస్థాన్‌లోని బరమ్‌చాలలోని పాకిస్థానీ పోస్టులపై అఫ్ఘన్ దళాలు దాడులు చేశాయి.

-మిగతా 2 లో



## 'నకిలీ మద్యం' విచారణకు సిట్

- సిఎం చంద్రబాబు ప్రకటన
- ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని వ్యాఖ్య
- ఎపి ఎక్సైజ్ సురక్ష యాప్ ఆవిష్కరణ ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబరు

అమరావతి అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): : రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన నకిలీ మద్యం కేసు విచారణకు సిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి ఆదివారం సాయంత్రం ఎపి ఎక్సైజ్ సురక్షాయాప్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నకిలీ మద్యం కేసులో లోతైన విచారణ కోసం ఐజి జివిజి అశోక్‌కుమార్ నేతృత్వంలో సిట్‌ను వేస్తున్నట్లు తెలిపారు. దీనిలో సభ్యులుగా ఐపిఎస్ అధికారులు రాహుల్‌దేవ్‌శర్మ, కె,చక్రవర్తి, మల్లికాగార్గ్, పి. శ్రీనివాసరావు ఉంటారన్నారు. ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని వ్యాఖ్యానించారు. మూలాలు ఆఫ్రికాలో ఉన్నాయని అన్నారు. కల్తీ మద్యం ఎప్పటి నుంచి తయారు

-మిగతా 2 లో



## ఆదాయ వనరుగా పింక్ వాటర్ లిల్లీస్

- వేలాది ఎకరాల్లోని నీటిలో పూల సంద్రం
- కేరళలో టూరిస్టులను ఆకర్షిస్తున్న మలరిక్కల్ గ్రామం
- ప్రతి రోజూ వేలాది మంది పర్యాటకుల తాకిడి
- ఐదు నెలల్లోనే రూ.5 కోట్లు సంపాదన

తిరువనంతపురం

అందమైన ప్రకృతి అందాలతో టూరిస్టులను ఆకర్షిస్తూ పర్యాటకానికి పేరుగాంచిన కేరళలో ఓ గ్రామానికి అదృష్టం వరించింది. అక్కడ వందలాది ఎకరాల్లోని నీటిలో విస్తరించి ఉన్న పింక్ వాటర్ లిల్లీస్ పర్యాటకులను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. దీంతో ఆ గ్రామానికి టూరిస్టుల తాకిడి విపరీతంగా పెరిగిపోయింది. ఇప్పుడి అక్కడ పెరిగిన టూరిజం కారణంగా ఆ గ్రామానికి ఆదాయం కూడా తెచ్చిపెడుతున్నది. గత ఐదు నెలల్లోనే దాదాపు రూ.5 కోట్ల వరకు పర్యాటకం ద్వారా రాబట్టగలిగింది. ఆ గ్రామమే.. కొట్టాయం జిల్లాలోని మలరిక్కల్. ఈ గ్రామంలో వర్షాకాలంలో వరి పొలాలు కాస్తా పింక్ వాటర్ లిల్లీస్‌తో నిండిపోతాయి. దీంతో చూడటానికి అది ఒక గులాబీ సముద్రంలా కనిపిస్తుంది. ఈ అందమైన దృశ్యాన్ని ఆస్వాదించటానికి రోజుకు రెండు వేల మంది

-మిగతా 2 లో

## కారు కావాల్నా.. బుల్డోజర్ కావాల్నా?

### జూబ్లీహిల్స్ ప్రజలు నిర్ణయించుకోవాలి

- ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి డిపాజిట్
- దక్కకుండా ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి
- లేదంటే రేవంత్ సర్కారు మరింత రెచ్చిపోతది
- తగిన బుద్ధి చెప్తేనే కాంగ్రెస్ పార్టీకి సోయి వస్తది
- ఈసారి మోకా మిస్ అయితే మళ్లీ దొరకదు
- కమలం పార్టీ పూజకు పనికి రాని పువ్వు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



హైదరాబాద్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కారు కావాలో, బుల్డోజర్ కావాలో జూబ్లీహిల్స్ ప్రజలు నిర్ణయించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విజ్ఞప్తిచేశారు. ప్రజావికాసానికి, అభివృద్ధికి కారు సంకేతమైతే, విధ్వంసానికి, వినాశనానికి బుల్డోజర్ ఉదాహరణ అని చెప్పారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఒక్క ఇటుక పేర్చలేదు కానీ, పేదల ఇండ్లను మాత్రం ఈ కాంగ్రెస్ సర్కారు కూల్చివేస్తున్నదని విమర్శించారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి డిపాజిట్ రాకుండా సురుకు పెడితేనే సోయి వస్తదని చెప్పారు. రెండేండ్లలో ఏమి చేయకపోయినా ప్రజలు గెలిపించారు కాబట్టి


-మిగతా 2 లో

## నేడే ఉప ఎన్నికకు నోటిఫికేషన్..!!

- షేక్‌పేట ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాట్లు
- 22న నామినేషన్ల పరిశీలన, 24న ఉప సంహరణ
- వచ్చే నెల 11న పోలింగ్, 14న కౌంటింగ్
- 21వరకు నామినేషన్ల స్వీకరణ

హైదరాబాద్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నగారాలో నేడు కీలక ఘట్టానికి అడుగు పడనుంది. సోమవారం ఎన్నికల సంఘం ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టనుంది. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనుంది. 22న నామినేషన్ల పరిశీలన, 24 వరకు నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ కొనసాగనుంది. ఉప ఎన్నిక పోలింగ్ వచ్చే నెల

-మిగతా 2 లో



# పుంజుకున్న రియల్ రంగం

(మొదటి తరువాయి)

రంగాల వాటానే 24.9 శాతంగా ఉంది' అని అన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల పరిధిలో 2024 సెప్టెంబర్‌లో రూ.2,820 కోట్ల విలువైన 4,903 ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. గతేడాదితో పోల్చితే 35 శాతం అధికమని చెప్పారు. సెప్టెంబర్‌లో రూ.కోటిపైన విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో 151 శాతం, మొత్తం విక్రయాల్లో విలువ పరంగా వీటి వాటానే 53 శాతంంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేలయ్యిందంటూ దుష్ప్రచారం చేస్తున్న వారికి ధీటైన సమాధానమే ఈ గణాంకాలని పేర్కొన్నారు. 'ఇండియాలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది రియల్ ఎస్టేట్ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. అయితే%ా% అభివృద్ధి చెందిన దేశాల జీడీపీలో స్థిరాస్తి రంగ వాటా సగటున 10 నుంచి 15 శాతం కాగా, చైనాలో అత్యధికంగా 23నుంచి 25 శాతం వరకుంది. మన దేశంలో ఇది 6 శాతం నుంచి 8 శాతమే. ఇది మరింత పెరగాల్సిన అవసరముంది' అని శ్రీధర్‌బాబు అభిప్రాయపడ్డారు. 'ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో ఫేజ్ 2, ఫ్యూచర్ సిటీ, మూసీ సుందరీకరణ, రీజినల్ రింగ్ రోడ్డు తదితర ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రూపురేఖలు మారిపోనున్నాయి. డిసెంబర్ నాటికి 'ఫ్యూచర్ సిటీ'లో జోనలైజేషన్ ప్రక్రియను పట్టలెక్కించాలనే పట్టుదలతో ఉన్నాం. అక్కడే 200 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్న ఏఐ సిటీకి మూడు నెలల్లోనే భూమి పూజ చేయబోతున్నాం' అని వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నారెడ్కో తెలంగాణ ప్రతినిధులు విజయసాయి మేక, కాళీ ప్రసాద్ దామెర, డా.లయన్ కిరణ్, కె.శ్రీధర్ రెడ్డి, ఆర్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దామన్న కుటుంబానికి అండగా ఉంటాం

(మొదటి తరువాయి)

ఎంతో బాధాకరమని సంతాపాన్నిప్రకటించారు. తన జీవితమంతా ప్రజలకే అర్పించాడని పేర్కొన్నారు. దామోదర్ రెడ్డి కుటుంబానికి గాంధీ కుటుంబం అండగా ఉందని చెప్పమని సోనియా గాంధీ రాహుల్ గాంధీ చెప్పినట్లు పేర్కొన్నారు ఇప్పటికే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డికి రాహుల్ గాంధీ ప్రత్యేకంగా లేఖ రాశారని గుర్తు చేశారు. ముఖ్యంగా ఒకసారి రాజకీయాల్లో ప్రజాప్రతినిధిగా ఎన్నికైన వారు ఆస్తులు కూడా పెట్టుకుంటే 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన దామోదర్ రెడ్డి తన వారసత్వం నుండి వచ్చిన ఆస్తులను ప్రజల కోసం కరగదీశాడనిపేర్కొన్నారు. కక్షలు,కార్పన్యాలు,హత్య రాజకీయాలతో అట్టుడికి పోయిన తుంగతుర్తి ప్రాంతంలో వాటన్నింటినీ ఎదుర్కొంటూ కాంగ్రెస్ జెండాను నిలబెట్టాడని గుర్తు చేశారు. ఒకవైపు క్యాడర్ ను కాపాడుకుంటూనే మరోవైపు నీళు లేక ఎడారిల మారిపోతూ ఫ్లోరైడ్ పట్టిపీడిస్తున్న తరుణంలో దామోదర్ రెడ్డి తుంగతుర్తి ప్రాంతానికి ఎస్సారెస్పీ నీళ్ల తేవడానికి ఉద్యమాలు సాగించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి అండ దండగ నిలిచిన దామోదర్ రెడ్డి ఆశయాలను సాగిస్తూనే కుటుంబానికి అండదండగా ఉంటామని భవిష్యత్తులో సర్వోత్తమ్ రెడ్డికి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వీహెచ్తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలు ఎస్సారెస్పీ–2కి దామోదర్ రెడ్డి పేరు పెట్టాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఒక వినతిపత్రం కూడా అందజేశారు.

# భయపడం

(మొదటి తరువాయి)

ఈ విధంగా తరచూ బెదిరింపులకు దిగడం పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. చైనాపై అధిక సుంకాలు విధిస్తానంటూ ప్రతి సంద ర్భంలోనూ హెచ్చరించడం సరికాదని చెప్పారు.

**రేర్ ఎర్త్ ఖనిజాల ఎగుమతిపై ఆంక్షలు**

ట్రంప్ తాజా ప్రకటనతో చైనా వస్తువులపై విధించిన సుంకాలు 130 శాతానికి చేరాయి. ట్రంప్ చర్యకు ప్రతిగా చైనా కూడా రేర్ ఎర్త్ పరికరాలు, వాటికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానంపై తాజాగా ఎగుమతి ఆంక్షలు విధించింది. దేశ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. వీటిని ఎగుమతి చేయాలని అనుకునే వారు విధిగా ప్రత్యేక లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. అమెరికా చర్యకు ఈ ప్రతి చర్య అవసరమేనని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా కనుక సుంకాలపై పట్టు వీడని పక్షంలో తమ చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అమెరికా చర్యలు చైనా ప్రయోజనాలకు తీవ్ర హాని కలిగిస్తాయని, రెండు దేశాల మధ్య నెలకొన్న ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య చర్చల వాతావరణాన్ని దెబ్బ తీస్తాయని చెప్పింది. మాడ్రిడ్‌లో వాణిజ్య చర్చలు జరిగినప్పటి నుంచీ తమపై అమెరికా నిరంతరాయంగా ఆంక్షలు విధిస్తూనే ఉన్నదని ఆరోపించింది. 'మేము జగడాన్ని కోరుకోవడం లేదు. అలాగని పోరుకు భయపడేదే లేదు' అని తేల్చి చెప్పింది. ప్రపంచ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ఏకపక్ష వాణిజ్య ఆంక్షలకు స్వస్తి చెప్పాలని చైనా ఎప్పటి నుంచో కోరుతున్నప్పటికీ అమెరికా దానిని పెడచెవిన పెడుతోంది.

# నేడే ఉప ఎన్నికకు నోటిఫికేషన్..!!

(మొదటి తరువాయి)

11న పోలింగ్, 14న కౌంటింగ్ జరగనుంది. 16న ఎన్నికల ప్రక్రియ పూర్తి స్థాయిలో ముగియనుంది. షేక్‌పేట ఎమ్మా ర్వో కార్యాలయంలో నామినేషన్లను స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించి ప్ర త్యేక ఏర్పాట్లు చేశారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ సన్నద్ధతను ఆర్వో, ఏఆర్వోలతో సమీక్షించారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా ఈసీఐ నిబంధనలకు లోబడి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారి సాయిరాంకు సూచించారు.

**ఆన్‌లైన్‌లో నామినేషన్ పత్రాలు..**

సువిధ పోర్టల్ ద్వారా నామినేషన్లు స్వీకరించే సమయం నుంచి ఆన్‌లైన్ ద్వారా నామినేషన్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకొని, ఆన్‌లైన్‌లోనే వివరాలు నమోదు చేయవచ్చు. అయితే ఆన్‌లైన్ ద్వారా భర్తీ చేసినప్పటికీ స్వయంగా అభ్యర్థి హాజరు కావాల్సి ఉం టుంది. సంతకం, ప్రమాణం కోసం తప్పనిసరి. నామినేషన్ల స్వీకరణ గడువు సమయం ముగిసేలోగా హాజరు కావాల్సి ఉంటుంది.

# బీహార్‌లో ఎన్డీయే సీట్ల పంపకాలు ఖరారు..

(మొదటి తరువాయి)

ప్రకటించారు. అలాగే ఆర్ఎల్ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహా కూడా ఎక్స్‌లో సీట్ల పంపకం తుది ఒప్పందాన్ని ధ్రువీకరించారు. బీహార్ అసెంబ్లీ సీట్ల మొత్తం సంఖ్య 243 కాగా.. బీజేపీ, జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) చెరో 101 సీట్లలో పోటీ చేయనున్నాయి. అలాగే భాగస్వామ్య పార్టీలైన లోక్ జన్ శక్తి (ఎల్‌జేపీ)కి 29 సీట్లు కేటాయించారు. కేంద్ర మంత్రి, మాజీ ముఖ్యమంత్రి జితిన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్థాన్ అవామీ మోర్చా (హెచ్ఎంఎస్)కు ఆరు సీట్లు, కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుష్వాహా నేతత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం)కు ఆరు సీట్లు కేటాయించారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఈ కేటాయింపులను స్వాగతించినట్లు కూటమి నేతలు వెల్లడించారు. తమ కూటమి బీహార్‌లో తిరిగి అధికారం చేపట్టగలదనే ధీమాను వ్యక్తం చేశారు. బీహార్‌లోని ఎన్డీఏ సీట్ల పంపకాల ఒప్పందం స్నేహపూర్వక వాతావరణంలో కుందరిందని, కూటమి విజయం కోసం బలంగా ఉందని జేడీయూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా తెలిపారు. ఎన్డీఏ భాగస్వామ్య నేతలు ఐక్యత, పరస్పర గౌరవం స్ఫూర్తితో సీట్ల భాగస్వామ్యాన్ని ఖరారు చేశామని ఉపేంద్ర కుష్వాహా తెలిపారు.

**వంద స్థానాల్లో ఎంఐఎం పోటీ**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం వంద స్థానాల్లో పోటీ చేయనుంది. ఇండియా బ్లాక్‌తో కలిసి పోటీ చేసేందుకు యత్నించిన ఎంఐఎం, ఒంటరి పోరుకు సిద్ధపడింది. దాదాపు వంద స్థానాల్లో పోటీ చేసేందుకు యోచిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సంఖ్య గత ఎన్నికల్లో పోటీ చేసిన సంఖ్య కంటే ఐదు రెట్లు ఎక్కువగా ఉంది. బీహార్‌లో మూడో పత్యామ్నాయం నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎంఐఎం బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ తెలిపారు.

**నేడు ప్రతిపక్ష ఇండియా బ్లాక్ చర్చలు**

బీహార్‌లోని ప్రతిపక్ష 'మహాఘట్‌బంధన్' నేడు సీట్ల పంపకాన్ని ఖరారు చేసే అవకాశం ఉంది. అలాగే ఈ వారం ఉమ్మడి మ్యానిఫెస్టోతో పాటు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, ఆర్జేడీకి చెందిన లాలూ ప్రసాద్, తేజస్వి యాదవ్ దేశ రాజధానిలో ఉన్నందున వారి నాయకత్వం సోమవారం సమావేశం కావచ్చని ఆయా వర్గాలు తెలిపాయి. అలాగే మహాఘట్‌బంధన్‌లో భాగమైన వికాషీల్ ఇన్సాన్ పార్టీ (వీపీఐ) అధ్యక్షుడు ముకేశ్ షహాని కూడా ఢిల్లీకి చేరుకున్నారు. "కాంగ్రెస్ అధ్యక్షుడు బీహార్‌లోని అన్ని సంకీర్ణ భాగస్వామ్య పార్టీలతో మాట్లాడుతున్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీలు తాము బలంగా ఉన్నాయని భావిస్తున్న కొన్ని స్థానాల్లో అభ్యర్థులను నిర్ణయించడానికి తుది చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు గత రెండు రోజులుగా బీహార్‌లోని అన్ని రాజకీయ నాయకులతో మాట్లాడుతున్నారు" అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నాయకత్వాల మధ్య చర్చలు కూడా కొనసాగుతున్నాయని, సోమవారం రెండు ప్రధాన పార్టీల నాయకులు కూడా సమావేశం కావచ్చని ఆయన అన్నారు. " మహాఘట్‌బంధన్" లో కొంతమంది కొత్త భాగస్వాములకు సీట్లు సర్దుబాటు చేయాల్సి ఉంది. సీట్ల పంపకాలలో కూడా వారిని సర్దుబాటు చేసుకోవాలి" అని అన్నారు. "రాబోయే రెండు, మూడు రోజుల్లో అన్ని సీట్లను ఖరారు చేసి ప్రకటిస్తాం" అని ఆయన అన్నారు. గత బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ 70 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి 19 స్థానాల్లో విజయం సాధించగా, ఆర్జేడీ 144 స్థానాల్లో పోటీ చేసి 75 స్థానాల్లో విజయం సాధించింది. షెడ్యూల్ ప్రకారం, బీహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా నవంబర్ 6, 11 తేదీల్లో జరుగనున్నాయి. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# పాక్-అఫ్ఘన్ ఘర్షణలు తీవ్రం

(మొదటి తరువాయి)

తాలిబన్ ప్రభుత్వ ప్రధాన అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ..డ్యూరండ్ లైన్ వెంబడి ప్రతీకార కార్యకలాపాల్లో 19 పాకిస్థానీ సెక్యూరిటీ ఔట్‌పోస్టులను ధ్వంసం చేశామని చెప్పారు. ఈ కార్యకలాపాల్లో 9 మంది తమ సైనికులు మరణించారని, 16 మంది గాయపడ్డారని చెప్పారు. ఖతార్, సౌదీ అరేబియాల విజ్ఞప్తి మేరకు శనివారం అర్ధరాత్రి నుంచి ఈ ఆపరేషన్‌ను నిలిపేశామన్నారు. ఐసిస్ ఉగ్రవాదులకు పాకిస్థాన్ ఆశ్రయం ఇస్తున్నదని జబీహుల్లా ఆరోపించారు. వారిని పాక్ నుంచి వెళ్లగొట్టాలని, లేదా, తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఐసిస్ తమ దేశంతో పాటు అనేక దేశాలకు ముప్పుగా పరిణమించిందన్నారు. తమ భూభాగంలో ఐసిస్ లేకుండా చేయడానికి తమ ప్రభుత్వం చర్యలను ప్రారంభించినప్పటి నుంచి ఐసిస్ కోసం ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రాంతంలో కొత్త శిక్షణ కేంద్రాలను పాకిస్థాన్ ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు.

**పాక్‌లో సామాన్య జనంపై కాల్పులు!**

పాకిస్థాన్ హోం మంత్రి మొహిసిన్ నఖ్వీ మాట్లాడుతూ, తాలిబన్లు ఎటువంటి హెచ్చరిక లేకుండా బోర్డర్ పోస్టులపై దాడులు జరిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలపై కాల్పులు జరిపారని ఆరోపించారు. తమ దళాలు తాలిబన్ దళాలకు దీటుగా బదులిచ్చాయని పేర్కొన్నారు. రెచ్చగొడితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఇటుకలకు రాళ్లతో అఫ్ఘన్‌కు జవాబు చెబుతున్నామన్నారు.

**ప్రతీకార దాడులతో క్షీణిస్తున్న పరిస్థితులు**

ఇరుగు పొరుగు దేశాలైన అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య పరిస్థితులు కొద్ది రోజుల నుంచి క్షీణిస్తున్నాయి. పాకిస్థాన్‌పై తెహరీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాద సంస్థ పదే పదే ఉగ్ర దాడులకు పాల్పడుతున్నది. ఈ సంస్థ అఫ్ఘనిస్థాన్ గడ్డపై నుంచి కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలోని ఒరక్‌జాయ్ జిల్లాలో కూడా ఇది పని చేస్తున్నది. ఈ సంస్థ గత వారం నిర్వహించిన దాడుల్లో 11 మంది పాకిస్థానీ సైనికులు మరణించారు. అఫ్ఘన్ రాజధాని నగరం కాబూల్‌లో గురువారం రాత్రి పేలుళ్లు వినిపించాయి. ఈ దాడులకు పాకిస్థాన్‌దే బాధ్యత అని అఫ్ఘనిస్థాన్ ఆరోపించింది. అయితే, తమ ప్రమేయం గురించి ధ్రువీకరించడానికి లేదా తిరస్కరించడానికి పాక్ సైన్యం నిరాకరించింది. ఈ నేపథ్యంలో అఫ్ఘన్ భద్రతా దళాలు శనివారం రాత్రి పాకిస్థాన్‌పై దాడులు చేశాయి. దీనికి ప్రతీకారంగా పాకిస్థాన్ ఆదివారం తెల్లవారుజామున దాడులు జరిపింది.

# 'నకిలీ మద్యం' విచారణకు సిట్

(మొదటి తరువాయి)




చేస్తున్నారు? ఎవరు తయారు చేస్తున్నారు? వారి వెనుక ఎవరు ఉన్నారు? అన్న విషయాలు విచారణలో వెలుగులోకి వస్తాయని తెలిపారు. నకిలీ మద్యం కేసులో ఎవరున్నా రాజీపడే ప్రసక్తే లేదని, బాధ్యులందరిపై చర్యలు ఉంటాయన్నారు. ములకలచెరువు ఘటన బయట పెట్టిందే తామేనని, అరెస్టులు చేసింది, వాస్తవాలను బయట పెట్టడంతో పాటు ఎప్పటికప్పుడు ప్రజలకు వెల్లడిస్తుంది కూడా తామేనిని సిఎం చెప్పారు. ఈ కేసులో ఇప్పటి వరకు 23మంది నిందితులను గుర్తించామని, వీరిలో 16మందిని ఇప్పటికే అరెస్ట్ చేశామని, ఇబ్రహీంపట్నం కేసులో 12మంది నిందితులను గుర్తించగా అందులో ఏడుగురిని అరెస్ట్ చేశారని తెలిపారు. మరో నలుగురిపై పిటి వారెంట్‌లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈకేసులో తమ పార్టీకి చెందిన వారిపై ఆరోపణలు రావడంతో వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్నారు.

**ఎపి ఎక్సైజ్ సురక్షా యాప్‌తో నకిలీలకు చెక్ :**

మద్యం అమ్మకం దారులు, వినియోగదారులు కూడా ఎపి ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం ఒరిజనల్ లేక నకిలీయా అనేది చెక్ చేసుకోవచ్చన్నారు. రిటైల్ షాప్‌ల్లో కూడా స్కాన్ చేసిన తర్వాతనే మద్యం అమ్మాలనే విధానాన్ని తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 16నుంచి అన్ని షాపుల్లో ఈ యాప్ ద్వారా చెక్ చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నట్లు, యాప్‌ను గుగూల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. యాప్‌లో క్యూఆర్ కోడ్ ద్వారా మద్యం బాటిల్‌ను స్కాన్ చేసిన వెంటనే మద్యం తయారీ తేదీ, టైమ్, బ్యాచ్ నెంబరు, ఇలా అన్ని వివరాలు అందులో వస్తాయన్నారు. ఒక వేళ ఆ బాటిల్ నకిలీ మద్యమైతే యాప్ ఫెయిల్ ఆప్షన్ రాగానే ఆ సమాచారం ఎక్సైజ్‌శాఖ కమాండ్ సెంటర్‌కు సమాచారం చేరుతుందని సిఎం వివరించారు. ఒక షాపుకు కేటాయించిన మద్యం మరొక షాపులో అమ్మడానికి కూడా వీల్లేదన్నారు. మద్యం బాటిళ్లు, మద్యం షాపులను జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. బెల్టు షాపులు లేకుండా ఉండేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు.

# కారు కావాల్నా.. బుల్డోజర్ కావాల్నా?

(మొదటి తరువాయి)



ఇచ్చిన ఏ హామీ కూడా నెరవేర్చకుండా మరింత రెచ్చిపోతుదని అన్నారు. కమలం పార్టీ పూజకు పనికి రాని పువ్వులాంటిదని ఎద్దేవా చేశారు. తెలంగాణభవన్‌లో తన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేటకు చెందిన బీజేపీ సీనియర్ నేత చెర మహేశ్, ఆయన అనుచరులకు పార్టీ కండువాలు కప్పి కేటీఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూ బ్లీహిల్స్ ఎన్నికతో కాంగ్రెస్ సర్కార్‌కు గుణపా ఠం చెప్పాలని చెప్పారు. కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెప్తున్న రాష్ట్రంలో రెండేండ్లుగా అధికారంలో ఉన్నది ఎవరో ఆ పార్టీ నేతలే చెప్పాలని ప్రశ్నించారు. గతంలో దశాబ్దాలపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం అభివృద్ధి చేసిందని నిలదీశారు.

**కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మోరీలో వేసినట్టే**

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మోరీలో వేసినట్టేనని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు బాగా సంపాదించారని, అక్రమ మార్గంలో గెలవడానికి విశ్వప్రయత్నాలు చేస్తారని ఆయన చెప్పారు. రెండేండ్లలో సంపాదించిన అవినీతి సొమ్మును జూబ్లీహిల్స్‌లో ఖర్చుపెడతారని, ఒక్కో ఓటుకు రూ.10 వేలు ఇవ్వొచ్చని ఆరోపించారు. ఆ డబ్బులు తీసుకొని బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తిచేశారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే మోరీలో వేసినట్టేనని స్పష్టంచేశారు. హైదరాబాద్‌లో తిరిగి అభివృద్ధి గాడిన పడాలంటే కేసీఆర్ తిరిగి రావాల్సిందేనని, అది జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నుంచే మొదలు కావాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు అమలుకాకపోవడంతో ప్రభుత్వంపై ప్రజ లు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతేనే నెలకు రూ.4 వేల పెన్షన్లు వస్తాయని, ఆ పార్టీ ఎన్నికల కోసం చెప్పిన హామీలన్నీ అమలు అవుతాయని చెప్పారు.

# ఆదాయ వనరుగా పింక్ వాటర్ లిల్లీ

నుంచి మూడు వేల మంది పర్యాలకులు వస్తుంటారు. వారాంతంలోనైతే అది పదివేల మందికి పైగా ఉంటుంది.

## 2025 అక్టోబర్ 13, సోమవారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
ఆశ్వయుజ మాసం
కృష్ణ పక్షం
తిథి
షష్ఠి: అక్టోబర్ 12 ఉదయం 11:36 అక్టోబర్ 13 ఉదయం 11:09 వరకు
సప్తమి: అక్టోబర్ 13 ఉదయం 11:09 అక్టోబర్ 14 ఉదయం 10:59 వరకు
నక్షత్రం
మృగశిర: అక్టోబర్ 12 ఉదయం 6:13 అక్టోబర్ 13 ఉదయం 7:36 వరకు
ఆరుద్ర: అక్టోబర్ 13 ఉదయం 7:36 అక్టోబర్ 14 ఉదయం 9:15 వరకు
యోగం
సుఖర్మ: అక్టోబర్ 12 రాత్రి 7:45 అక్టోబర్ 13 రాత్రి 8:15 వరకు
ధృతి: అక్టోబర్ 13 రాత్రి 8:15 అక్టోబర్ 14 రాత్రి 8:59 వరకు
కరణం
వణిజ: అక్టోబర్ 12 ఉదయం 11:36 అక్టోబర్ 13 ఉదయం 11:09 వరకు
విశ్టి (భద్ర): అక్టోబర్ 13 ఉదయం 11:09 అక్టోబర్ 14 ఉదయం 10:59 వరకు
సూర్యోదయం / సూర్యాస్తమానం
సూర్యోదయం: ఉదయం 6:11
సూర్యాస్తమానం: సాయంత్రం 5:53
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:37 - 5:23
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:40 - 12:25
అమృతకాలం: మధ్యాహ్నం 1:11-2:49
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 7:39 - 9:07
యమగండం: ఉదయం 10:35 - 12:03
గుళికా: మధ్యాహ్నం 1:32- 3:00
దుర్ముహూర్తం: ఉదయం 12:09 - 12:57, రాత్రి 10:39 - 11:27
వర్జ్యం: రాత్రి 10:14- 11:48

# పోలియో రహిత సమాజానికి కృషి చేయాలి



**శాయంపేట, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.
చిన్నారులకు స్వయంగా చుక్కలు వేస్తూ, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని పిలుపునిచ్చారు.
"పోలియో రహిత సమాజం నిర్మాణం అందరి బాధ్యత" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
కార్యక్రమంలో వైద్య అధికారులు, ఆశా కార్యకర్తలు, స్థానికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో యూనివర్సల్ స్కూల్ విద్యార్థి



**కమాన్‌పూర్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాలకుర్తి మండలం జిడి నగర్ యూనివర్సల్ ఐఐటీ పాఠశాల విద్యార్థి ఎన్. అభిషేక్ జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యాడు.
అక్టోబర్ 14 -17 తేదీలలో రాజస్థాన్‌లోని రాజేష్ పైలట్ స్టేడియంలో జరిగే 30వ సబ్ జూనియర్ నేషనల్ టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ అండర్ 17 బాయ్స్ విభాగంలో పాల్గొననున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మొహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్ అభినందనలు తెలిపారు.

# ఘనంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు



**అమనగల్లు, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్**
పట్టణంలో ఆదివారం గ్యార్మీ షరీఫ్ వేడుకలు ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. మౌలాలి పహాడ్ దర్గా సమీపంలోని గౌసే పాక్ చిల్లా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమానికి మత గురువు హజ్రత్ సయ్యద్ జహిర్దిన్ షా ఖాద్రీ గారు ముఖ్య అతిథిగా హాజరై దువా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యార్మీ షరీఫ్ జెండాతో పట్టణ ప్రధాన వీధుల గుండా ముస్లిం మైనారిటీలు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గౌసే పాక్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు, దువా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వేడుకల అనంతరం బీఆర్ఎస్ మైనారిటీ విభాగం నాయకుడు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు



**అల్విన్ కాలనీ, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ హాస్పిటల్‌లో ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు ప్రారంభించారు. చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేయడం ద్వారా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పోలియో వ్యాధికి టీకా తప్ప మరో పరిష్కారం లేదు. ఐదు ఏళ్ల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలి. తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలి" అని సూచించారు. కార్యక్రమంలో అనిల్ రెడ్డి, పోశెట్టిగౌడ్, సత్తయ్య, డాక్టర్ మౌనిక, సుజిలీలా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేదాకా అలుపెరుగని పోరాటం

**ఆమనగల్లు, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్ సాధించేదాకా అలుపెరుగని పోరాటం కొనసాగుతుందని ఆమనగల్లు బీసీ ఐక్యవేదిక స్పష్టం చేసింది. ఆదివారం పట్టణంలోని మాస్టర్ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర బీసీ సంఘం పిలుపు మేరకు అక్టోబర్ 14న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలన్న లక్ష్యంతో సమావేశంలో పలు అంశాలపై చర్చ జరిగింది. బంద్‌ను పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని బీసీ కులాల ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ప్రభుత్వాలు బీసీల హక్కులను కాలరాస్తున్న నేపథ్యంలో, బీసీ ఐక్యతతో గుణపాఠం చెప్పే విధంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.



**నేడు సన్నాహక సమావేశం**
బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపింది. మంగళవారం నిర్వహించనున్న రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలన్న దిశగా ఈ సమావేశంలో కార్యాచరణపై చర్చించనున్నారు. అన్ని కులాల బీసీ సంఘాలు ఈ సమావేశానికి హాజరుకావాలని ఐక్యవేదిక కోరింది. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక ప్రతినిధులు చుక్క అల్లాజిగౌడ్, తల్లోజు రామకృష్ణ, ఎంగలి బాలకృష్ణ, అవ్వారి శివలింగం, నిరంజన్ గౌడ్, కోట్ల వెంకటేష్, దుడ్డు ఆంజనేయులు, గోల్డ్ రాము, నాగిళ్ల జగన్, గాజుల శ్రీను, పూసలి పరమేష్, దేవరకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు
## డాక్టర్ ప్రియాంక


పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ ప్రియాంక

**యాచారం,అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రెండు చుక్కలు నిండు జీవితం అనే నినాదంతో యాచారం మండల వ్యాపతంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో పోలియో చుక్కలు వైద్య సిబ్బంది చుక్కల మందు వేశారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు వారి భవిష్యత్తు దృష్ట్యా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని యాచారం మండలం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక అన్నారు. యాచారం మండలం లోని పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించారు. మేడిపల్లి రాజ్యలక్ష్మి టీచర్ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో చిన్నారులకు డాక్టర్ ప్రియాంక పోలియో చుక్కలు వేశారు. ఈ సంద్భంగా ఆమె మాట్లాడుతూ... అందుబాటులో లేని వారు సోమ, మంగళ వారం, వైద్య సిబ్బంది ఇంటింటి కి వచ్చి వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జయ , అంగన్వాడి టీచర్ రాజ్యలక్ష్మి ఉన్నారు.

# పోలియోను నిర్మూలిద్దాం



**ఆమనగల్లు, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి శాసన సభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలి. దేశాన్ని పోలియో రహిత భారతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలి. పిల్లల భవిష్యత్తు కోసం ఈ చుక్కలు అత్యవసరం" అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా సురేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, ఎంపీపీ అనిత విజయ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానయ్య, శివలింగం, గాజుల శీను, విజయ్ రాథోడ్, రామకృష్ణ, ఫరీద్, శీను నాయక్, మహేష్, సుక్క వెంకటయ్య పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ మైమున, వైద్యాధికారి మంజులాదేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి, జిల్లా ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, రవికుమార్, సుపర్వైజర్ నాగేశ్వరి, ఏఎన్ఎం మాధవి, ఆశ వర్కర్లు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నిశిత విద్యార్థులు




**కందుకూరు, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలానికి చెందిన నిశిత క్యాంపస్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. హాయతనగర్‌లో అక్టోబర్ 8న నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 బాలుర కబడ్డీ పోటీల్లో నిశిత క్యాంపస్ ఎం జె పి టి బిసి డబ్ల్యూ ఆర్ జే ఆర్ కళాశాల విద్యార్థులు పి. శ్రీనాథ్, డి. కార్తిక్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల విజయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ దీప, పిడిగణేష్, శారీరక విద్యాధికారి హనుమంత్, అధ్యాపక బృందం అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రదర్శన కనబరిచి కళాశాల పేరు ప్రతిష్టాత్మకంగా నిలిపేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ఆయుర్వేద సంస్థ ఏర్పాటుకు కేంద్రం సానుకూలం



**కరీంనగర్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణలో ఎయిమ్స్ తరహాలో ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద ఏర్పాటుకు కేంద్రం సానుకూలంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ మేరకు ఆయుష్ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్‌కు, రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు లేఖలు రాసినట్లు వెల్లడించారు.
కరీంనగర్‌లో ఆధునిక ఆయుష్ ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ ఏర్పాటుపై స్పందన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. "మోదీ ప్రభుత్వానికి అన్ని రాష్ట్రాలూ సమానమే. తప్పుడు ప్రచారంతో గందరగోళం సృష్టిస్తే రాష్ట్రానికే నష్టం" అని హెచ్చరించారు. ఆయుర్వేద విద్యా, వైద్య సేవల విస్తరణతో ఉపాధి అవకాశాలు, ఆరోగ్య వ్యవస్థ బలపడుతుందని అభిప్రాయపడ్డారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

**- మక్తపల్లి స్వరూప**



**యాచారం ,అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** : పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పీఏసీఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప అన్నారు. నక్కర్త పల్లె వెలుగు హాస్పటల్ లో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పల్స్ చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె వెలుగు వైద్యులు , అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న క్యామ మల్లేష్





**యాచారం,అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** నక్కర్త- మేడిపల్లి గ్రామ వాస్తవ్యులు జాల నాగరాజు నూతన గృహ ప్రవేశ మరియు శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం లో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ క్యామ మల్లేష్ మరియు మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి ,మాజీ సర్పంచ్ లిక్కి నిర్మలమ్మ మరియు మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్లు తదితరులు స్వామివారి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి వేయించాలి

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**ఇబ్రహింపట్నం,అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. పోలియో ఉప జాతీయ ఇమ్యూ నైజేషన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అబ్దుల్లాపూర్ మెట్టు మండలం, తొర్రూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసిన గౌరవ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి .సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దాం అని, పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఆయన అన్నారు.వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**కరీంనగర్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భగత్‌నగర్ హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ గడప నాగరాజు గురుస్వామి బృందం శబరిమల యాత్రకు బయలుదేరింది. శోభాయాత్రను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు.మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, ఆలయ చైర్మన్ యాగండ్ల అనిల్ కుమార్ గౌడ్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కరీంనగర్ మారథాన్



**కరీంనగర్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ సైక్లిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన హాఫ్ మారథాన్ ఉత్సాహంగా సాగింది. 3, 5, 10, 21 కిలోమీటర్ల పరుగుల్లో విద్యార్థులు, మహిళలు, వయోవృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష, సీఎం ఓఎస్‌డి వేముల శ్రీనివాసులు పరుగులను ప్రారంభించారు. నిత్యం వ్యాయామం చేయాలంటూ అవగాహన కల్పించారు. మారథాన్ విజయవంతంగా సాగిందని అసోసియేషన్ అధ్యక్షుడు పసుల మహేష్ తెలిపారు. పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేశారు.

## నూతన ఏటీవోను కలిసిన తపస్ బృందం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో ఎంపికై రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎస్టీవో కార్యాలయంలో సహాయ ఖాతాదారుల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జయకృష్ణను తపస్ రంగారెడ్డి జిల్లా వీరపట్నం మండల శాఖ బృందం నిన్న సాయంత్రం కలిసి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా తపస్ డైరీను అందజేసి, ప్రభుత్వ సేవల్లో నూతన బాధ్యతలు చేపట్టిన జయకృష్ణకు అభినందనలు తెలిపింది. కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ్, మండల ప్రధాన కార్యదర్శి రాపోల్ ప్రవీణ్ కుమార్, మండల కోశాధికారి రాము, మండల బాధ్యులు రామ్మోహన్, సంజీవరాణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముమ్మర చర్యలు






**మానకొండూరు, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రైతులకు మద్దతు ధర అందించడంతోపాటు ధాన్యం అమ్మకాల విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టిందని మానకొండూరు శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. ఆదివారం బెజ్జంకి మండలంలోని రేగులపల్లి, గుగ్గిళ్ల, కళ్లెపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం విస్తృతంగా కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. గత సీజన్‌తో పోలిస్తే ఈసారి మద్దతు ధర పెరిగిందని పేర్కొన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు 2,389తో పాటు 500 బోనస్, బీ గ్రేడ్ రకానికి 2,369 మద్దతు ధరగా నిర్ణయించిందన్నారు. రైతులు ధాన్యం బాగా ఆరబోసి తీసుకురావడం వల్ల తూకం వేయడంలో ఇబ్బందులు ఉండవని సూచించారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తేమ శాతం 17 కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలని, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. తూకం విషయంలో తేడాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. సన్న రకం వరి ధాన్యం పండిస్తున్న రైతులకు ప్రోత్సాహంగా క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా వంటి పథకాలతో పాటు తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ సుధీర్, ఏపీవో పర్శరాములు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు గూడెల్లి శ్రీకాంత్, బైర సంతోష్, లింగం, చెప్యాల శ్రీనివాస్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కొలమానం



**గాజుల రామారం, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి మరో మెట్టు చేర్చుతూ, షిర్డీ హిల్స్ ప్రాంతంలో 90 లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను బీఆర్ఎస్ ఎల్పీ విప్, శాసన సభ్యుడు కె.పి. వివేకానంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతర అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గత పన్నెండేళ్లలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాం. గత రెండేళ్లలో గాజుల రామారం సర్కిల్ పరిధిలోని బస్తీల్లో దాదాపు ?25 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయి" అని వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, షిర్డీ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి సత్యబాబు, కోశాధికారి బాలకృష్ణ, ఉపాధ్యక్షులు బ్రహ్మారెడ్డి, సలహాదారులు మధుసూదన్, యశస్వి, సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్ చారి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు శివ, రాజేష్ సిరిపల్లి, రవి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సాయిబాబా, సుంకరి చందు, రాములు గౌడ్, మోసిన్, ప్రసాద్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేసిన రవళి తల్లి తండ్రులు



**కరీంనగర్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గంగాధర ఎక్స్‌రోడ్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇప్పలపల్లి రవళి (22) అక్టోబర్ 11న జరిగిన ప్రమాదంలో మృతిచెందారు. ఆమె తల్లి తండ్రులు నీరజ, మల్లేశం నేత్రదానం చేయాలని నిర్ణయించగా, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్‌కు పంపించారు. బిడ్డను కోల్పోయిన బాధలోనూ సమాజహితం కోరిన కుటుంబ సభ్యులను మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దూలం కళ్యాణ్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించారు. ఈ సేవా కార్యక్రమంలో డాక్టర్ భీష్మాచారి, గాజుల సతీష్, శ్రవణ్ కుమార్, లింగమూర్తి, వాసు, రామకృష్ణారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో నివారణ కోసం తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి

**-కడ్తాల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్**

**-కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మి నర్సింహ్మా రెడ్డి**



**కడ్తాల్, అక్టోబర్ 12 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** : దేశంలో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిన పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు వ్యాక్సినేషన్ సెంటర్లను సందర్శించారు. గ్రామంలో గాంధీజీ విగ్రహ కూడలిలో ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ సెంటర్ లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్ స్థానిక నేతలతో పాల్గొని 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వ్యాక్సినేషన్ కేంద్రాలకు తీసుకువెళ్లి పోలియో డ్రాప్స్ వేయించడం ద్వారా దేశాన్ని పోలియోరహిత భారతంగా నిలబెట్టడంలో భాగస్వాములు అవుతారని తెలిపారు. పోలియో పూర్తిగా నిర్మూలించబడిన దేశంగా రూపుదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.పిల్లల భవిష్యత్తుకు పోలియో చుక్కలు తప్పనిసరి అని, అంగన్వాడీ మరియు ఆశా వర్కర్ల పనితీరును అభినందించారు.ఈ కార్యక్రమంలో జల్కం నాగార్జున, రాయికంటి సురేష్,అహ్మద్, అంగన్వాడీ టీచర్లు భాగ్యమ్మ,యాదమ్మ ఆశా వర్కర్లు సబితా తదితరులు పాల్గొన్నారు.

# కేతేపల్లిరెడ్డి సేవా సమితి ఆత్మీయ సమ్మేళనం ఘనంగా

**-ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంస పత్రాలు**
**- భవిష్యత్తులో రైతులకు కూడా సన్మానాలు: అధ్యక్షుడు నారాయణ రెడ్డి**

**వనపర్తి,అక్టోబర్ 12( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి జిల్లా కేంద్రంలోని రెడ్డి సేవా సమితికళ్యాణమండపం నాగవరంలో ఆదివారం కేతేపల్లి రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం, గ్రామ రెడ్డి సేవా సమితి నిర్మాణానికి సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు టి. నారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గత నెలలో జరిగిన ప్రతిభ పురస్కార కార్యక్రమంలో పాల్గొనలేకపోయిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. అధ్యక్షుడు నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్షిప్లు, ప్రోత్సాహక బహుమతులు, ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానాలు నిర్వహించడంతో పాటు, ఇక ముందు రైతులను



కూడా గుర్తించి ఉత్తమ రైతులకు ప్రశంస పత్రాలు, సన్మానాలు అందజేస్తాం” అని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తకోటకు చెందిన చింతలపల్లి ప్రగతి రెడ్డి ఐఐటీలో 3300 ర్యాంకు, ఎన్ఐటీలో 2248 ర్యాంకు సాధించి ప్రస్తుతం భూపాల్ ఎన్ఐటీలో చదువుతున్నందుకు ప్రశంస పత్రం అందుకున్నారు. గత సమావేశానికి హాజరు కాలేకపోయిన ఆమె తరపున కుటుంబ సభ్యులు ఈ రోజు సన్మానం స్వీకరించారు. ప్రగతి తండ్రి మాట్లాడుతూ – “వనపర్తి రెడ్డి సేవా సమితి ఇచ్చిన ప్రోత్సాహం మాకు ఎంతో ఆనందం కలిగించింది. వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించడం సమాజానికి ప్రేరణ” అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మెగారెడ్డి,ఆర్థిక కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సుధీర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రెడ్డి సోదరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దీపావళి వెలుగులా మారిన మనసులు

**చీకట్లను తరిమే దీపాలు కాదు... మనసులను వెలిగించే భావాలు**

వెలుగుల పండుగగా పేరుగాంచిన దీపావళి కేవలం దీపాలను వెలిగించే పండుగ కాదు. ప్రతి మనసులో ప్రేమ, సత్యం, మానవత అనే దీపాలను వెలిగించేందుకు మనలను ఆహ్వానించే ఆధ్యాత్మిక సందర్భం. ఆ వెలుగుల పండుగకు కవితాత్మక అర్థాన్ని గంగవరం రామకృష్ణారెడ్డి ఇలా వ్యక్తీకరిస్తున్నారు

దీపం ఒకటి వెలిగింది
కానీ అది నూనెతో కాదు - మనసు వెలుగుతో.
చీకట్లు కరిగాయి
కానీ అవి రాత్రి చీకట్లు కాదు - అవగాహనలేని మనసుల చీకట్లు.
దీపావళి.. ఒక పండుగ కాదు,
మనిషి లోపలి ప్రయాణం.
రావణాన్నో నరకాసురుడినో కాదు
మనలోని అహంకారాన్ని, అసూయను, దురాలోచనను జయించే యుద్ధం.

ప్రతి మనసూ ఒక చిన్న దీపం.
ఆ దీపంలో ప్రేమ నూనెగా, సహనం వత్తిగా, సత్యం మంటగా ఉన్నప్పుడు
ఈ సమాజం ఎప్పటికీ చీకటిలో ఉండదు.

పటాకులు గర్జించాలి -కానీ ఆకాశంలో కాదు,
మనసుల్లో ఉన్న మౌనాన్ని విరిచే స్వరంగా.
వెలుగులు విరజిమ్మాలి - కానీ గోడలపై కాదు,
ప్రజల జీవితాల్లో ఆశగా, సమానత్వంగా.

దీపావళి రోజున పేదవాడి గుడిసెలోనూ, ధనవంతుడి కోటలోనూ
ఒకే వెలుగు తళుక్కుమనాలి
అది మానవతా దీపం.

పచ్చదీపావళి జరుపుదాం,
ప్రకృతికి మానవత్వం తిరిగి ఇచ్చేద్దాం.
పటాకులు కాకుండా, పదాలు వెలిగిద్దాం.
శబ్దాలు కాకుండా, సందేశాలు పంచుకుందాం.

ఈ దీపావళి మనసుల్లో ఒక మార్పు వెలగాలి
ఓటు రూపంలో బాధ్యత వెలుగాలి,
విద్య రూపంలో జ్ఞానం వెలుగాలి,
సేవ రూపంలో ప్రేమ వెలుగాలి.

చివరగా
మనలో ప్రతి ఒక్కరూ ఒక దీపమైతే,
దేశం అంతా వెలుగుల సముద్రం అవుతుంది.

**“దీపం వెలిగించేది చేతి కాదు - మనసు.”**

గంగవరం రామకృష్ణారెడ్డి
(తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ - వనపర్తి జిల్లాప్రధాన కార్యదర్శి)



# డ్రగ్స్, బెట్టింగ్ రహిత సమాజ నిర్మాణం కోసం 2కే రన్

**పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం**






**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పర్యావరణ పరిరక్షణ సమితి చెట్టు అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో “డ్రగ్స్ రహిత – బెట్టింగ్ రహిత సమాజ నిర్మాణం” నినాదంతో 2కే రన్ కార్యక్రమం ఆదివారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించబడింది. యువతలో అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి వివిధ రంగాల ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు,బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి,, సీఐ మహేందర్, ఎస్ఐ రామకృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు దండు శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాసుల వెంకటేశ్, బీసీ ఉద్యమ నాయకుడు బోయపల్లి శ్రీరాములు, కాంగ్రెస్ నాయకుడు సిర్పవాడ శ్రీను, సుప్రీంకోర్టు న్యాయవాది జగన్, బీజేపీ నాయకులు మహేందర్, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అమర్ హాస్పిటల్, రెనోవ్ క్యాన్సర్ సెంటర్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. సభావేదికపై ప్రసంగించిన ప్రతినిధులు డ్రగ్స్, బెట్టింగ్ వంటి వ్యసనాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు సంస్థ చైర్మన్ నరేష్ దండు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని సమాజోపయోగ కార్యక్రమాలు చేపట్టి శ్రేష్ఠ సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# అమీర్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమం



**మహేశ్వరం, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన అమీర్‌పేట్ గ్రామ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం పల్స్ పోలియో వ్యాక్సినేషన్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దలు స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైదాబాద్ రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ వార్డ్ సభ్యులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యుడు కడల భాస్కర్, మాజీ వార్డ్ సభ్యుడు సాంబ మల్లేష్, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గల్లా అనిల్ కుమార్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు. పోలియో వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని, చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తల్లిదండ్రులు చురుకుగా ముందుకు రావాలని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు సూచించారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**టీఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిక్కిరి శ్రీకాంత్**



**మహేశ్వరం, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి తల్లిదండ్రుడు బాధ్యతగా వ్యవహరించాలని టీఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిక్కిరి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ‘బావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు చిన్నారుల ఆరోగ్యం అత్యంత కీలకం. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి” అని ఆయన సూచించారు. గ్రామంలోని అంగన్వాడీ సెంటర్-1, సెంటర్-2లలో టీచర్ శ్యామల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలియో చుక్కలు వేశారు. నందిపల్లి, పడమటి తండా, ఏనుగు చెరువు తండా, తీగలకుండా తండా ప్రాంతాల్లో కూడా కార్యక్రమం కొనసాగింది. పెద్దపులి నాగారం పల్లె దావఖాన వైద్యురాలు డాక్టర్ సౌమ్య ఇంటింటికి తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఇటుక బట్టీలలో పని చేస్తున్న కుటుంబాల పిల్లలకు సైతం పోలియో చుక్కలు అందించారు. ఉదయం నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు



**గాజులరామారం, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ ఖైసర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ సొసైటీ లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “పోలియో వ్యాధి నివారణకు టీకా తప్ప మరో మార్గం లేదు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలి” అని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిద్దనోల సంజీవ రెడ్డి, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, యాదగిరి, శామీర్ షఫీ, శ్రీనివాస్, ఫారీన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి



**ఆమనగల్లు, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి నియోజకవర్గ శాసన సభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. పోలియో వ్యాధి నివారణకు టీకా తప్ప మరో మార్గం లేదు. దేశాన్ని పోలియో రహిత భారతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలి. పిల్లల భవిష్యత్తు కోసం ఈ చుక్కలు అత్యవసరం” అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా, సురేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ అనిత విజయ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానయ్య, శివలింగం, గాజుల శీను, విజయ్ రాథోడ్, రామకృష్ణ, ఫరీద్, శీను నాయక్, మహేష్, సుక్క వెంకటయ్య పాల్గొన్నారు.ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ మైమున, వైద్యాధికారి మంజులాదేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి, జిల్లా ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, రవికుమార్, సుపర్వైజర్ నాగేశ్వరి, మాధవి, ఆశ వర్కర్లు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు




**వెల్జాల్, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి ప్రారంభించారు. చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో మేలు చేస్తాయి. పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలి. అంగవైకల్యాన్ని పూర్తిగా నివారించి, చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపాలి" అని పేర్కొన్నారు. ఆరోగ్య కార్యకర్తలు నేడు, రేపు ఇంటింటికీ తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు ఏఎన్ఎం సువర్ణ తెలిపారు. కార్యక్రమంలో పల్లెదవఖానా వైద్యురాలు డాక్టర్ సంధ్య, మాజీ ఎంపీటీసీ ఎం అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, నాయకులు పి అశోక్ బాబు, టి కృష్ణయ్య గౌడ్, చింతకాయల లక్ష్మణ్, బొమ్మ శంకరయ్య గౌడ్, పి శివుడు, అంగనవాడీ టీచర్లు వసంత లక్ష్మి, భూషణమ్మ, నస్రీన్ బేగం, ఆశా వర్కర్ సరస్వతి, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి తెడ్లపల్లి జాయప్రసాద్



**వంగూరు, డిసెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వంగూరు మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు తెడ్లపల్లి జాయప్రసాద్ రావు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు, పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి, తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట శాసన సభ్యుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకత్వం మార్పు ద్వారా ప్రజల సమస్యలపై మరింత సమర్థంగా స్పందించేందుకు అవకాశం కలుగుతుందని నేతలు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఇది ఒక మంచి సంకేతమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వంగూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాదమోని రమేష్ గౌడ్, వంగూరు గ్రామ అధ్యక్షుడు గఫుర్, నాయకులు జనార్దన్, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పులపై అవగాహన




**కడ్తాల్, అక్టోబర్ 12 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ ది ఎర్త్ సెంటర్ అన్మాస్ పల్లీలో వాతావరణ మార్పులపై ఆదివారం అవగాహనా సదస్సు నిర్వహించించారు. ఐక్యరాజ్య సమితి బ్రెజిల్ దేశంలో నవంబర్ 10 నుండి 21 వరకు నిర్వహించబోయే సిఓపి -30 కార్యక్రమానికి సమాంతరంగా జరపబోతున్న కాన్ఫరెన్స్ ఆఫ్ పీపుల్స్ పేరుతో నిర్వహించుటకు ముందస్తుగా ఈ సదస్సును పర్యావరణ శాస్త్రవేత్తలు, మేధావులు,ప్రొఫెసర్స్, సి జి ఆర్ సంస్థ బోర్డ్ మెంబెర్స్ మెదలైన వారితో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి మొదటగా కాపీ సిఓపి కార్యక్రమాన్ని జర్మనీలో 1995 మార్చి 28 నుండి ఏప్రిల్ 07 వరకు నిర్వహించారని,ప్రపంచంలో 1శాతం జనాభా వారి స్వార్థం కొరకు చేస్తున్న ప్రకృతి విధ్వంసానికి మిగతా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిజిఆర్ సంస్థ నిర్విరామంగా 5 సంవత్సరాలుగా సఓపి కార్యక్రమమని నిర్వహిస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ పాలసీ నిపుణులు డా. దొంతి నరసింహ రెడ్డి, సిజిఆర్ సంస్థ వ్యవస్థాపకులు లీలా లక్ష్మారెడ్డి దంపతులు, విశ్రాంత అధికారిని శ్రీమతి పి. రాజేశ్వరి, పర్యావరణ శాస్త్రవేత డా. సాయి భాస్కర్ రెడ్డీ,శ్రీ బండ్లమాడి సింగయ్య,వందేమాతరం రవీందర్ రావు, సిజిఆర్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డు లను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలి

**మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్.**




**దేవరకొండ అక్టోబర్ 12.(నీలగిరి ఎక్స్ ప్రెస్ ).**
నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసిన బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ పాలనపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చలేదని, ఈ పథకాల ద్వారా ప్రజలకు బాకీ ఉన్న డబ్బులను కాంగ్రెస్ బాకీ కార్డు రూపంలో ప్రజలందరికీ చేరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నయవంచక హామీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు "కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమం" ను వ్యాప్తంగా విస్తృతంగా చేపడతామని అన్నారు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దె నెక్కింది అని అన్నారు.మేము అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలన్ని అమలు చేస్తాం అని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి వేదికలో కాంగ్రెస్ పార్టీ చెప్పింది అని ఆయన అన్నారు.ప్రజలను నమ్మించడానికి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డులను పంచి ప్రజలను మభ్యపెట్టి అధికారం లోకి వచ్చింది.కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తుంది కానీ ఏ ఒక్క హామీ కుడా సక్రమంగా అమలు చేయలేదు.పథకాల అమలు తక్కువ... ప్రచారం ఎక్కువ అన్న తీరున కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతుంది.అనాడు ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేస్తాం అంటూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా గ్యారంటీ కార్డు లు ఇచ్చి మోసం చేసిందో ప్రజలకు వివరిస్తాము.ప్రతి మహిళకు 2500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది కానీ ఇప్పటి వరకు అమలు కాలేదు.22 నెలలుగా 2500 చొప్పున 55000 కాంగ్రెస్ ప్రతి మహిళకు బాకీ పడింది అని ఆయన అన్నారు.వృద్దులకు,పెన్షన్ వాళ్లకు అధికారం లోకి రాగానే 4000 పెన్షన్ చేస్తాం అన్నారు కానీ కేసీఆర్ ఇచ్చిన 2000 మాత్రమే ఇస్తున్నారు. 22 నెలలుగా వృద్ధులకు బీడీ పెన్షన్ దారులకు కాంగ్రెస్ 44,000 బాకీ పడింది అని ఆయన తెలిపారు.దివ్యంగులకు పెంచుతామన్న 6000 పెన్షన్ అమలు చేయక ప్రతి దివ్యంగునికి 22 నెలల్లో 44,000 కాంగ్రెస్ బాకీ పడ్డది ,రైతు భరోసా 15,000 చొప్పున రైతులకు,కౌలు రైతులకు 14 నుండి 19 వేలు, రుణమాఫీ 2,00,000 బాకీ ఉంది,బోనస్ ప్రతి ఎకరాకు 12500 చొప్పున నాలుగు పంటలకు 50,000 రైతుకు కాంగ్రెస్ బాకీ పడింది అని,విద్యాభరోసా కార్డు 5,00,000 ఇస్తామన్నారు ఇవ్వలేదు.ఉపాధి హామీ కూలీలకు, ఆటో డ్రైవర్లకు సంవత్సరం కు 12,000 చొప్పున రెండు ఏండ్లకు 24,000 కాంగ్రెస్ బాకీ ఉంది అని,విద్యార్థులకు 2 లక్షల ఉద్యోగాలు, 22 నెలలుగా ఇవ్వని నిరుద్యోగ భృతి 88,000 కాంగ్రెస్ పార్టీ బాకీ పడ్డది అని ఆయన తెలిపారు.ఇప్పటి వరకు పెళ్లిళ్లు అయినా ఆడబిడ్డలకు తులం బంగారం, విద్యార్థులకు స్కూటి లు, ఫీ రియంబర్స్మెంట్ 8000 కోట్లు కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది.బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రెండు ఏండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పథకాలు ద్వారా ప్రజలకు ఎంత బాకీ పడిందో తెలిసేలా కాంగ్రెస్ బాకీ కార్డు లను ప్రజలకు పంచుతం అని అన్నారు.పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజల్లోకి విస్తృతంగా ఒక ఉద్యమంగా తీసుకెళ్లాలి. ప్రజలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని, వివరిస్తూ అవగాహనా కల్పించాలి కార్యకర్తలకు దిశానిర్దేశం చేసారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు ఉజ్జిని విద్యాసాగర్ రావు,కొండూరు శ్రీనివాస్, బాదేపల్లి పులిరాజ్,శ్రీశైలం, జగన్,నరేష్, రామకృష్ణ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# "అబ్నార్మల్ సైకాలజీ" పుస్తకానికి ఐఎంఏ ప్రశంసలు





**కోటీ, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్‌లోని కోటీ ఐఎంఏ భవన్‌లో ఆదివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో డాక్టర్ వెంకట్ నోముల రచించిన "అబ్నార్మల్ సైకాలజీ: డిజార్డర్స్, డయాగ్నోసిస్ అండ్ ట్రీట్‌మెంట్" పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) మరియు ఐఎంఏ ఏఎంఎస్ తెలంగాణ సంయుక్తంగా ప్రశంసించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ వైద్యులు, అకాడెమిక్ నిపుణులు, ఐఎంఏ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పుస్తకం వైద్యం మరియు మనోవిజ్ఞానానికి మధ్య సేతగా నిలుస్తుందని వైద్య నిపుణులు అభిప్రాయపడ్డారు. మానసిక ఆరోగ్యంపై వైద్యులు మరింత దృష్టి పెట్టేందుకు ఇది ప్రేరణగా నిలుస్తుందని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా. ద్వారకానాథ రెడ్డి పేర్కొన్నారు. క్యాన్సర్ చికిత్సలో మానసిక మార్గదర్శకం ఎంత అవసరమో ఈ పుస్తకం ద్వారా స్పష్టమవుతుందని హానరరీ సెక్రటరీ డా. సాయిరామ్ అభిప్రాయపడ్డారు. మానసిక ఆరోగ్యం సంపూర్ణ ఆరోగ్యానికి వెన్నెముకగా నిలుస్తుందని ఆయన అన్నారు. క్లినికల్ అవగాహనను మానసిక దృక్పథంతో మిళితం చేసిన అద్భుత రచనగా ఈ పుస్తకాన్ని అభివర్ణించిన ఐఎంఏ ఏఎంఎస్ ఛైర్మన్ డా. శేఖర్ రెడ్డి, పీజీ విద్యార్థులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. సంక్లిష్టమైన అంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారని వైస్ ఛైర్మన్ డా. సంపత్ అన్నారు. సైన్స్‌తో పాటు మానవతా దృక్పథం కలిగిన స్ఫూర్తిదాయక గ్రంథమని కార్యదర్శి డా. గిప్సన్ అభిప్రాయపడ్డారు. చిన్న వయసు నుంచే మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరమని, తల్లిదండ్రులు, వైద్యులు ఈ పుస్తకం ద్వారా ఎంతో నేర్చుకోవచ్చని కమినేని హాస్పిటల్ చైల్డ్ స్పెషలిస్ట్ డా. మార్కండేయులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్పందించిన డా. వెంకట్ నోముల, "నా పుస్తకాన్ని ఐఎంఏ వేదికపైకి తీసుకువచ్చిన డా. సాయిరామ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ ప్రశంస నా పరిశోధన, బోధన, మానసిక ఆరోగ్య ప్రచారయాత్రకు బలం చేకూరుస్తుంది" అని అన్నారు. కార్యక్రమంలో డా. ఆదిత్య, డా. సాయిప్రసాద్, డా. వీరేష్, డా. రవీందర్, ఈసీజీ ఫౌండేషన్ అధ్యక్షులు, సైకాలజిస్టులు, మెంటల్ హెల్త్ కార్యకర్తలు పాల్గొన్నారు. గత నెలలో ఈ పుస్తకాన్ని తెలంగాణ డీజీపీ డా. జితేందర్, ఐపీఎస్, పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు.

# జర్నలిస్టుపై దాడి

**-నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**హుస్నాబాద్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
"జర్నలిస్టులకు స్వేచ్ఛ లేదా? అన్యాయాన్ని ఎదిరించడం కూడా తప్పేనా?" అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, జర్నలిస్టు దేవులపల్లి భూపతి తనపై జరిగిన దాడికి సంబంధించి నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత వారం అక్టోబర్ 6న, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ గౌడ్ నేతృత్వంలో దాదాపు 20 మందికి పైగా వ్యక్తులు భూపతిపై దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచి హత్యాయత్నం చేసినట్లు ఆరోపణ. ఈ ఘటన అనంతరం భూపతి, సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ సమీపంలోని హొటల్ వద్ద అతన్ని వెంబడించి, విచక్షణ రహితంగా కొట్టడమే కాకుండా మరోసారి హత్యాయత్నం చేసినట్లు తెలిపారు. సీసీ పుటేజీల ఆధారంగా కొందరిని మాత్రమే పోలీసులు అరెస్టు చేసినప్పటికీ, ప్రధాన నిందితుడు మంద పవన్‌పై ఇప్పటివరకు ఎలాంటి కేసులు నమోదు చేయకపోవడం పట్ల భూపతి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంద పవన్ పైన ఉద్దేశపూర్వకంగా హత్యాయత్నం కేసు నమోదు చేసి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంలో పోలీసుల జాప్యం ఎందుకని ప్రశ్నించారు. న్యాయం కోసం భూపతి సిపిఐ రాష్ట్ర కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మరియు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, తెలంగాణ సిపిఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్ళపెల్ల శ్రీనివాస్ రావు, ఇ.టి. నరిసింహ్మా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కళవేని శంకర్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు భూపతి వెల్లడించారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి

ఉపాధ్యాయుల సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి






**కరీంనగర్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి నేతృత్వంలో ఉపాధ్యాయ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంబంధించి పలు కీలక అంశాలపై వినతిపత్రం సమర్పించారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కల్పించాలని, బిఈడ్ మరియు డీఈడ్ కోర్సులకు కామన్ సీనియార్టీ ఆధారంగా పీఎస్ హెచ్ఎం పదోన్నతులు కల్పించాలన్నది ప్రధానంగా వినతిలో పేర్కొన్నారు. అలాగే ఏకీకృత సర్వీస్ నిబంధనల సమస్యను పరిష్కరించాలని, ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని తగ్గించాలని కోరారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, విద్యా హక్కు చట్టంలో అవసరమైన సవరణలు చేయాలని రాష్ట్ర శాఖ తరపున ప్రాతినిధ్యం వహించారు. మంత్రివర్యులు ఈ అంశాలపై సానుకూలంగా స్పందిస్తూ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పనకు కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. మిగతా సమస్యలను కేంద్ర విద్యాశాఖ మంత్రి మరియు కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఊకంటి విజేందర్ రెడ్డి, జిల్లా బాధ్యులు దేవిశెట్టి ఆంజనేయులు, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఆకుల కిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల సుధాకర్ రావు, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సాగర్, రామన్, గంగారెడ్డి, రామకృష్ణ, లింగయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**హెచ్ఆర్ఏ పెంపుపై కృతజ్ఞతలు తెలిపిన తపస్ జిల్లా శాఖ**

తపస్ కరీంనగర్ జిల్లా శాఖ విజ్ఞప్తి మేరకు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ తక్షణ స్పందనతో కరీంనగర్ సమీపంలోని ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఆరు మండలాలకు చెందిన 21 గ్రామాలకు ఇంటి అద్దె భత్యం 11 శాతం నుండి 17 శాతానికి పెంచే ఉత్తర్వులు జారీ చేయించారు. ఈ చర్య వందలాది ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చింది. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు కట్ట రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు ఆధ్వర్యంలో మంత్రివర్యుల నివాసంలో పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, కరీంనగర్ కార్పొరేషన్ పరిధి విస్తరించిన నేపథ్యంలో నగర సరిహద్దులోని మరో 23 గ్రామాలకు కూడా 17 శాతం హెచ్ఆర్ఏ వర్తింపజేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు ఓరుగంటి కర్ణాకర్ రావు, ఉపాధ్యక్షుడు కె. హరిచరణ్, జిల్లా కార్యదర్శి రాచమల్ల పవన్ కుమార్, మీడియా ఇన్‌చార్జి బొద్దుల సత్యనారాయణ, మండల అధ్యక్షులు బుర్ర నాగరాజు, సిహెచ్ వెంకటేశ్వర్లు, మండల బాధ్యులు వనపర్తి అంజయ్య, గాజంగి రాజేశ్వర్, కె. యాదయ్య, గుగులోతు భారతి, గుగులోతు జ్యోతి, బి. స్రవంతి, ఎస్. స్వప్న, చంద్రశేఖర్, బీరయ్య, నర్సింగ్ రాజు, శ్రీనివాస చారి, కృష్ణమూర్తి, దూలం చంద్రశేఖర్ గౌడ్, సంజయ్, వెంకటేశ్వర్లు, ఆర్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా ఆర్టీఐ జర్నల్ లోగో ఆవిష్కరణ



**హైదరాబాద్, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి నేటికి 20 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, ఆర్టీఐ రక్షక్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఆర్టీఐ జర్నల్" లోగోను ఆదివారం రవీంద్రభారతిలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్, మాజీ సమాచార కమిషనర్ గుగులోతు శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై లోగో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ, "సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో శక్తివంతమైన ఆయుధం. దీనిని బలోపేతం చేయాలంటే అవగాహనే మార్గం. ఆర్టీఐ జర్నల్ ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు చేస్తున్న ఈ ప్రయత్నం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. మాజీ సమాచార కమిషనర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, "ఆర్టీఐ జర్నల్ ప్రజా సమస్యలపై పోరాడే వేదికగా నిలవాలి. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇది ఒక గొప్ప సాధనంగా మారాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్, రాష్ట్ర కమిటీ సభ్యులు రాపోలు లింగస్వామి, కండె వెంకట్, ఆవనగంటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జల్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో.. పల్స్ పోలియో చుక్కలు



**బాలాపూర్,అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని.. జల్పల్లి మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలల్లో ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకి అంగన్వాడి ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జాంగిర్ మరియు ఐఎన్టీయూసీ అధ్యక్షులు నవీన్ గౌడ్ ఎస్సీ డిప్టీ చైర్మన్ యంజల వినోద్ కుమార్ తదితర ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలి





**అబ్దుల్లాపూర్ మెట్టు,అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ లోని లష్కర్ గూడ గ్రామపంచాయతీ ఆవరణలోని ఈరోజు అంగన్వాడీ టీచర్స్ శిల్ప ఆశ వర్కర్ గుండె లావణ్య పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అలాగే మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం చేపట్టడం జరిగింది కాబట్టి గ్రామపంచాయతీ అంగన్వాడి భవనాలు బస్ స్టాప్ లలో కాలనీలలో రైల్వేస్టేషన్లో పల్స్ పోలియో కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం అప్పుడే పుట్టిన పిల్లలనుండి ఐదు సంవత్సరాలు లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరడం జరుగుతుంది.

## ప్రమాదవశాస్తు భవన నిర్మాణ కార్మికుడు మృతి



**ఎలిగేడు, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన లలిత పల్లె గ్రామంలో ఓ ఇంటి నిర్మాణం పనులు చేస్తుండగా జాంద్రపేల్లి యోహన్ జార్జ్ (43 )అనే భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు మరణించాడు. ఎలిగేడు మండల ఎస్సై మధుకర్ తెలిపిన వివరాల ప్రకారం. మృతుడు ప్రకాశం జిల్లాలోని సింగర పల్లె గ్రామానికి చెందిన వాడిగా గుర్తించినట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఎలిగేడు గ్రామంలో ఉంటూ దేవండ్ల శివ మేస్త్రి వద్ద సుతారి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. రోజు మాదిరిగానే ఈనెల 9 వ తేదీన సుతారి పనిచేసుకునేందుకు యోహన్ జార్జ్ ఉదయం ఇంటి నుండి వెళ్ళాడు. సుమారు సాయంత్రం ఐదు గంటల సమయంలో ఫస్ట్ ఫ్లోర్లో పై సుతారి పని చేస్తున్న క్రమంలో యోహన్ జార్జ్ ప్రమాదవశాస్తూ పరంచ మీద నుండి కింద పడిపోయాడు. తోటి కార్మికులు కుటుంబ సభ్యులకు తొలిపి వెంటనే కరీంనగర్ లోని కియా ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ ఆదివారం యోహన్ జార్జ్ మరణించాడు. శివ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి కూతురు సంపూర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్ తెలిపారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు



**మీర్పేట్, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్‌లో నేడు ప్రత్యేక పల్స్ పోలియో డ్రైవ్ నిర్వహించారు. "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదంతో, 0–5 సంవత్సరాల వయసు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని, వారి భవిష్యత్తును బంగారుగా తీర్చిదిద్దాలని కార్యక్రమ నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ కార్పొరేటర్, ఇందిరమ్మ కమిటీ ఇన్‌చార్జ్ మరియు కోఆర్డినేటర్ ధరావత్ స్వామి నాయక్, ఏ. సుదర్శన్, ఎం. విజయ, లక్ష్మీ తదితరులు పాల్గొని, ప్రజల్లో అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్య భద్రత కోసం ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి పోలియో చుక్కలు వేయించాలని వారు కోరారు.

## (ఐఎంఏ) కరీంనగర్ అధ్యక్షురాలిగా డా. అకుల శైలజ ఎన్నిక

### - అభినందించిన కేంద్ర మంత్రి బండి



**కరీంనగర్, అక్టోబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** భారత వైద్యుల సంఘం (ఐఎంఏ) కరీంనగర్ శాఖ 2025–26 సంవత్సరానికి అధ్యక్షురాలిగా ప్రసూతి నిపుణురాలు డా. అకుల శైలజ ఎన్నిక కావడం గర్వకారణంగా ప్రకటించారు. మహిళల ఆరోగ్యం, ప్రసూతి వైద్యం, సమాజ సేవల పట్ల ఆమె చూపిన అంకితభావం, నిబద్ధత కరీంనగర్ వైద్య వర్గంలో ఆమెకు విశిష్ట స్థానం కల్పించాయి. డా. శైలజ నాయకత్వంలో ఐఎంఏ కరీంనగర్ శాఖ మరింత ఉత్సాహంగా, ఐక్యంగా, అభివృద్ధి దిశగా పయనించనుందని సభ్యులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఆమె వైద్య సేవల పట్ల చూపుతున్న నిబద్ధత, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆమె చేస్తున్న కృషి ప్రశంసనీయం. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ డా. శైలజకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. "డా. శైలజ నాయకత్వంలో కరీంనగర్ వైద్య సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాను. ఆమె సేవా దృక్పథం యువ వైద్యులకు ఆదర్శంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. ఐఎంఏ కరీంనగర్ సభ్యులు, వైద్య వర్గం, స్థానిక ప్రజానీకం ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తున్నారు.

## నిండు ప్రాణాలను రెండు చుక్కలు



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తూముకుంట పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన పల్స్ పోలియో డ్రాప్స్ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, నాయకులు సతీష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు అనంతరం హయత్ నగర్‌లో ఘనంగా నిర్వహించిన బొడ్రాయి ఉత్సవాల్లో ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "బొడ్రాయి ఉత్సవాలు గ్రామీయ జీవనశైలికి ప్రతిబింబం. నాభి ఎంత ముఖ్యమో, ఊరి మధ్యలో బొడ్రాయి కూడా అంతే ప్రాముఖ్యత కలిగి ఉంటుంది. గ్రామ దేవతలుగా పిలవబడే అమ్మవార్లు గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడతారు. బోనాలు సమర్పించడం ద్వారా ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలన్న ఆకాంక్షను వ్యక్తం చేస్తారు" అని అన్నారు. అమ్మవారి కర్తవ్యం ప్రజలను రోగాల బారిన పడకుండా, గ్రామం చల్లగా ఉండేలా కాపాడడమేనని ఆయన పేర్కొన్నారు. "ఓపిక, సహనం భూతల్లి లక్షణాలు. స్త్రీలను పూజించే, గౌరవించే దేశం మన భారతదేశం. ఈ సనాతన ధర్మాన్ని ప్రతి కుటుంబం ఆచరించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమానికి నక్క దర్శన్, రమేష్ గౌడ్, నరసింహారెడ్డి, బాలరాజు, రవీందర్ రెడ్డి ఆధ్వర్యం వహించారు. స్థానిక కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షులు సామారంగారెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, కళ్యాణ్ రవీందర్ రెడ్డి, కార్పొరేటర్లు ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, లచ్చిరెడ్డి, రాధక్క తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. హయత్ నగర్ ప్రజానీకానికి ఎంపీ ఈటల రాజేందర్ పేరుపేరునా శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# గంజాయి కేసులో ఐదుగురు యువకుల అరెస్ట్

## మహబూబాబాద్ పోలీసుల చురుకైన చర్య



**మహబూబాబాద్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహబూబాబాద్ పట్టణంలో గంజాయి సేవన, విక్రయానికి పాల్పడుతున్న ఐదుగురు యువకులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. టౌన్ ఎస్ఐ మౌనిక తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా, స్థానిక నిజాంచెరువుకట్ట సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న యువకులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే సిబ్బంది సహకారంతో వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.విచారణలో యువకులు తమ పేర్లు లూనావత్ రవీందర్ (తోకబోడుతండ, కురవి మండలం), భూక్య వినోద్ (అయ్యప్పటెంపుల్ ఏరియా, మహబూబాబాద్), లావుడ్య పవన్ (కాకతీయ కాలనీ, మహబూబాబాద్), భూక్య కుమార్ (భవానినగర్ తండ, మహబూబాబాద్), భూక్య సాయిరాం (జగ్యాతండ, కురవి మండలం) అని వెల్లడించారు. వీరంతా వీరారం తండాకు చెందిన బాదావత్ ప్రశాంత్ అనే వ్యక్తి నుండి గంజాయిని కొనుగోలు చేసి సేవించడమే కాకుండా ఇతరులకు విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు. బాదావత్ ప్రశాంత్ భద్రాచలం, అరకు ప్రాంతాల నుండి తక్కువ ధరకు గంజాయిని తెచ్చి విక్రయిస్తున్నట్లు సమాచారం. యువకుల వద్ద నుంచి చిన్న చిన్న పొట్లాలుగా కట్టిన సుమారు రూ.1,27,500 విలువైన రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే, వారి వద్ద ఉన్న ఒక బైక్, ఐదు సెల్‌ఫోన్లను సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.

# పైసలున్నా పనుల్లో ఆలస్యం ఎందుకు..?




**కరీంనగర్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్మార్ట్ సిటీకి రూ.1,094 కోట్లు మంజూరవగా, రూ.979 కోట్ల పనులు పూర్తయ్యాయి. అయితే అధికారుల నిర్లక్ష్యంతో రూ.38 సి.ఆర్ టవర్ సర్కిల్ డ్రైనేజ్, రూ.26 సి.ఆర్ యూజీడీ, రూ.16 సి.ఆర్ కమాండ్ కంట్రోల్, రూ.10 సి.ఆర్ మార్కెట్, రూ.7 సి.ఆర్ డిజిటల్ లైబ్రరీ పనులు పెండింగ్‌లో ఉన్నాయి.మిగిలిన పనులు మూడు నెలల్లో పూర్తి చేయకుంటే నిధులు వెనక్కి తీసుకుంటామని కేంద్రం హెచ్చరించింది.

## తరగతికొక ఉపాధ్యాయుడు ఉండాలి




**కరీంనగర్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జీవో 25 ద్వారా ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు రద్దు చేయడం విద్యను బలహీన వర్గాలకు దూరం చేసే కుట్రగా అభివర్ణించారు డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి, ప్రధాన కార్యదర్శి చకినాల రామ్‌మోహన్. తరగతికొక ఉపాధ్యాయుడు ఉండాలని, తెలుగు భాషోపాధ్యాయుడిని తప్పనిసరిగా నియమించాలని వారు డిమాండ్ చేశారు.పీఈటీ, హెడ్‌మాస్టర్ పోస్టులు అవసరమైన చోట మంజూరు చేయాలని సూచించారు.

# గిన్నీస్ పోటీల్లో జగిత్యాల యువకుల ప్రతిభ




**జగిత్యాల, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చెన్నైలో జరిగిన గిన్నీస్ వరల్డ్ రికార్డ్ కరాటే పోటీల్లో జగిత్యాల జిల్లా పెగడపల్లి యువకులు క్యాస రాజశేఖర్, గాజుల రాకేశ్ ప్రతిభ చాటారు.మార్షల్ ఆర్ట్స్‌లో విశేషంగా రాణించి గిన్నీస్ రికార్డులో స్థానం దక్కించుకున్నారు. వీరిని పలువురు అభినందించారు.

# ఓటు హక్కును డబ్బుకు అమ్ముకోవద్దు



**హుస్నాబాద్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గాంధీనగర్ యువత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటును డబ్బుకు, మద్యానికి అమ్ముకోకూడదని తీర్మానం చేశారు. అభివృద్ధే లక్ష్యమని, ఓటు విలువను గుర్తించి మేధావులు, గ్రామ పెద్దలు, యువత కలిసి ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఓటు విలువైనదని యువకులు పేర్కొన్నారు.

# "రాజన్న మొక్కులు భీమన్నకు ఎలా చెల్లిస్తారు?"




**వేములవాడ, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధిని కోరుకుంటున్నామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి తెలిపారు. ఆలయం ముందు ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసిన ఆయన, భక్తులకు దర్శనం కల్పించకుండా స్వామివారిని దూరం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. "రాజన్న మొక్కులు భీమేశ్వరుడికి ఎలా చెల్లిస్తారు?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# పేకాట స్థావరంపై దాడి

## ఐదుగురు అరెస్ట్



**కరీంనగర్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బొమ్మకల్ బైపాస్ వద్ద పేకాట ఆడుతున్న ఐదుగురిని కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రూ.26 వేల నగదు, కారు, ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# కరీంనగర్‌లో ఆర్ఎస్ఎస్ రూట్ మార్చ్‌కు విశేష స్పందన





**కరీంనగర్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్‌లో నిర్వహించిన పథ సంచలన్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.సత్యనారాయణ స్వామి ఆలయం నుండి ప్రారంభమైన రూట్ మార్చ్ రాంనగర్ నుంచి శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ వరకు కొనసాగింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంసేవకుడిగా పాల్గొని ఆకట్టుకున్నారు. ఆయన కుమారుడు బండి సాయి సుముఖ్ కూడా రూట్ మార్చ్‌లో పాల్గొన్నారు. బండి సంజయ్ విద్యార్థి దశలో కరీంనగర్ రాంనగర్ బస్తీలో ముఖ్య శిక్షక్‌గా సేవలందించిన విషయం తెలిసిందే. ఆర్ఎస్ఎస్ పథ సంచలన్ ముగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొననున్నారు.

# వెంకటాద్రి హాస్పిటల్ ప్రారంభించిన గంగుల కమలాకర్



**కరీంనగర్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నగరంలోని మాత శిశు సంక్షేమ హాస్పిటల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వెంకటాద్రి హాస్పిటల్‌ను ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్‌తో కలిసి ప్రారంభించారు.విశేషంగా పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్‌ను ప్రారంభించిన ఆయన, అందుబాటులో ఉన్న వైద్య వసతులను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలంటూ వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గంగుల సుధాకర్, ఆసుపత్రి యజమాన్యం, వైద్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు




**కరీంనగర్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాలు కరీంనగర్లో ఘనంగా జరిగాయి. విజయదశమి సందర్భంగా నిర్వహించిన పథ సంచలన్‌లో వందలాది స్వయంసేవకులు పాల్గొన్నారు. వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నుండి రాంనగర్ వరకు భారీ కవాతు కొనసాగింది.శ్రీ చైతన్య జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ముగింపు సమావేశంలో విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి అయచితుల లక్ష్మణరావు, సిద్ధార్థ స్కూల్స్ అధినేత దాసరి శ్రీ పాల్ రెడ్డి ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు.ఆర్ఎస్ఎస్ స్థాపకుడు డాక్టర్ హెడ్గేవార్ దూరదృష్టితో ప్రారంభించిన సంఘం, సమాజ సేవలో శతాబ్దం పూర్తి చేసిందని వక్తలు పేర్కొన్నారు. హిందుత్వాన్ని అర్థం చేసుకోవాలంటే సంఘంలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బూర్ల దక్షిణామూర్తి, హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి, చామ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.పథ సంచలన్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్వయంసేవకుడిగా పాల్గొనడం విశేషం.

# నృసింహుని సేవలో చాగంటి కోటేశ్వరరావు



**ధర్మపురి, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పురాణ ప్రవచకులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కుటుంబ సమేతంగా శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి అభిషేక పూజల్లో పాల్గొన్నారు.
ఆలయానికి విచ్చేసిన ఆయనకు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ పూజల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కూడా పాల్గొన్నారు.

# కన్నీరు పెడుతున్నా గుట్టలు



**హుస్నాబాద్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చిగురుమామిడి మండలం, బొమ్మనపల్లిలో గ్రానైట్ పరిశ్రమల వల్ల ప్రకృతి, పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోంది. కోతులు, ఎలుగుబంట్లు ఆవాసం కోల్పోయి గ్రామాల్లోకి వచ్చి పంటలకు నష్టం చేస్తూ ప్రజలను గాయపరుస్తున్నాయి. ఇష్టారాజ్యంగా పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకొని, పరిశ్రమల పర్మిట్ రద్దు చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు.

# చిగురుమామిడి ఎస్సైగా కొప్పుల స్వాతి

**హుస్నాబాద్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా కొప్పుల స్వాతి శుక్రవారం విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై సాయికృష్ణ సెలవుపై వెళ్లడంతో తాత్కాలిక ఇంచార్జిగా స్వాతి బదిలీపై వచ్చారు. గతంలో మానకొండూర్ ఎస్సైగా పనిచేశారు. శనివారం డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో వాహనదారులకు పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని హెచ్చరించారు.

# సోమవారం యథావిధిగా ప్రజావాణి



**కరీంనగర్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నుండి యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# రైతు బజారు ప్రారంభించాలి



**హుస్నాబాద్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రూ.3 కోట్లతో నిర్మించిన హుస్నాబాద్ రైతు బజారు ప్రారంభించి ఎనిమిది నెలలైనా కొనుగోళ్లు ప్రారంభించకపోవడాన్ని బీఆర్ఎస్ పార్టీ తప్పుబట్టింది. రైతు బజార్ లేక చిరు వ్యాపారులు రోడ్లపై అమ్మకాలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని నాయకులు సూద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున రెడ్డి డిమాండ్ చేశారు.

# కరీంనగర్‌లో విస్తృత నాఖాబందీ, స్పెషల్ డ్రైవ్



**కరీంనగర్, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు, టౌన్ ఏసిపి వెంకటస్వామి పర్యవేక్షణలో విస్తృత నాఖాబందీ, స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.
06 ఔటర్, 08 ఇన్నర్ కార్డన్‌లలో వాహనాలు, అనుమానాస్పద వ్యక్తులపై తనిఖీలు చేశారు. డ్రగ్ డిటెక్టివ్ డాగ్ 'లియో' సహాయంతో డ్రగ్స్ తనిఖీలు, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు, ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు.
నంబర్ ప్లేట్ లేని వాహనాలు, ధృవపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.చట్ట ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇటువంటి డ్రైవ్‌లు కొనసాగుతాయని ఏసిపి తెలిపారు.

# రాజన్న దర్శనాలపై నిరసన దిష్టిబొమ్మ దహనం



**వేములవాడ, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాజన్న ఆలయ అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేయడాన్ని నిరసిస్తూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.
"అభివృద్ధికి వ్యతిరేకం కాదుగానీ, సామాన్య భక్తులకు రాజన్న దర్శనం నిలిపివేయడం హిందువుల మనోభావాలకు దెబ్బ" అని మండల అధ్యక్షుడు కోడె రమేశ్ విమర్శించారు. రాజన్న ఆలయంలో ఉన్న సమాధి (దర్గా)ను తొలగించాలని డిమాండ్ చేశారు. "రాజన్న మొక్కులు భీమన్నకి ఎలా చెల్లిస్తారు?" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.పత్తి స్వామి, గంట అశోక్ తదితరులు మాట్లాడుతూ ఆలయాన్ని మూసితే పంచకట్టుతో వేలాది మంది భక్తులు తలుపులు తెరిపిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, సర్వోత్తమ్, దుర్గేష్ యాదవ్, తోక స్వామి, చంద్రం యాదవ్, దేవేందర్ యాదవ్, రవీందర్, అనిల్, ఎల్లం సత్యనారాయణ, రాజేష్ స్వామి, ఏలేందర్, దేవరాజు పాల్గొన్నారు.

# రాత్రిపూట బాలికలను బయటకు వెళ్లనివ్వకూడదు..

## దుర్గాపూర్ ఘటనపై మమతా బెనర్జీ వ్యాఖ్యలు..!



**న్యూఢిల్లీ అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పశ్చిమ బెంగాల్‌లో మెడికల్ కాలేజీ విద్యార్థినిపై సామూహిక లైంగిక దాడి జరిగిన ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మౌనం వీడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలను బయటకు వెళ్లనివ్వకూడదని వ్యాఖ్యానించారు. మెడికల్ కాలేజీ విద్యార్థిని భద్రతను నిర్ధారించడంపై ప్రైవేట్ మెడికల్ కాలేజీ బాధ్యత అని.. ఇందులోకి ప్రభుత్వాన్ని లాగడం అన్యాయమన్నారు. ముఖ్యంగా రాత్రిపూట ఆడపిల్లను బయటకు రావడానికి అనుమతించకూడదని.. వారు కూడా తమను తాము రక్షించుకోవాలన్నారు. గ్యాంగ్‌రేప్ ఘటనను 'షాకింగ్' అని పేర్కొన్నారు. ఇది ఒక దిగ్భ్రాంతికరమైన సంఘటన.. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్టు చేశారని.. పోలీసులు మరికొందరి కోసం గాలిస్తున్నారని.. ఎవరినీ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. దాదాపు ఒక నెల కిందట ఒడిశాలోని పూరి బీచ్‌లో ఒక విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిన సంఘటనను ప్రస్తావించారు. ఒడిశా ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకుంటోంది? ఆమె ప్రశ్నించారు. ఇదిలా ఉండగా.. అక్టోబర్ 10న పశ్చిమ బర్ధమాన్ జిల్లా దుర్గాపూర్‌లో ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగింది. విద్యార్థిని మెడికల్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆ రోజు రాత్రి 8 గంటల ప్రాంతంలో అదే కళాశాలకు చెందిన ఒక విద్యార్థి తన స్నేహితులతో కలిసి విద్యార్థినిని నిర్జన ప్రదేశానికి రప్పించి.. ఆ తర్వాత ఫోన్, డబ్బులు లాక్కోవడంతోపాటు లైంగిక దాడికి పాల్పడినట్లుగా పోలీసులు పేర్కొన్నారు. విద్యార్థిని తన కుమార్తెకు బెంగాల్‌లో భద్రత లేదని, తిరిగి ఇంటికి తీసుకువెళ్తామని.. ఆమెను ఇక్కడ ఏ క్షణంలోనైనా చంపే ప్రమాదం ఉందంటూ అనుమానం వ్యక్తం చేశారు. తమ కూతురిని తిరిగి ఒడిశాకు తీసుకెళ్తామని.. తమకు నమ్మకం పోయిందని పేర్కొన్నారు. ఆమె బెంగాల్‌లో ఉండడం తమకు ఏమాత్రం ఇష్టం లేదని.. ఆమె ఒడిశాలో తన చదువును కొనసాగిస్తుందని బాధితురాలి తండ్రి మీడియాకు తెలిపారు. ఒడిశా నుంచి దుర్గాపూర్‌కు చేరుకున్న మహిళ తల్లిదండ్రులు న్యూ టౌన్‌షిప్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు.తన కూతురు ఆరోగ్యం ఏమాత్రం బాగా లేదని.. నడవనలేని పరిస్థితుల్లో ఉందని వాపోయారు. లైంగిక దాడి వ్యవహారంలో పోలీసులు ఎస్‌కే రిజాయ్ ఉద్దీన్, ఎస్‌కే ఫిర్దౌష్, అప్పు అనే ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న మరో అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. మొబైల్ టవర్ డంపింగ్ పద్ధతిలో ముగ్గురు నిందితులను గుర్తించారు. ఈ ఘటనలో మరికొందరి హస్తం ఉందని భావిస్తున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతుందని పేర్కొన్నారు. బాధితురాలు ఫ్రెండ్ పాత్రపై సైతం పోలీసులు విచారించనున్నారు. గతేడాది ఆర్‌జీ ఖర్ ఆసుపత్రిలో జరిగిన ఘటన మరువక ముందో మరోసారి వైద్య విద్యార్థినిపై లైంగిక దాడి జరుగడంపై బీజేపీ నాయకురాలు సుకాంత మంజుందార్ తీవ్రంగా విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతల పూర్తి పతనానికి ముఖ్యమంత్రిదే బాధ్యత అని.. ఈ విషయంలో ఆమె తప్పించుకోలేరన్నారు. ఆశ్చర్యకరంగా ముఖ్యమంత్రి ప్రైవేటు వైద్య కళాశాలపై నిందలు మోపుతుందని విమర్శించారు.


# అవసరమైతే పోరాటానికి వెనుకాడం..

## ట్రంప్ టారిఫ్స్‌పై చైనా కామెంట్



**న్యూఢిల్లీ అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చైనా దిగుమతుల పై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంపై చైనా స్పందించింది. సుంకాల విషయంలో అగ్రరాజ్యం ద్వంద్వ ప్రమాణాలను అనుసరిస్తోందని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ దుయ్యబట్టింది.ట్రంప్ తీసుకుంటున్న ఈ చర్యలు తమ దేశ ప్రయోజనాలకు తీవ్ర హాని కలిగిస్తాయని చైనా ఆందోళన వ్యక్తం చేసింది. సాధారణంగా తాము ఎవరితోనూ ఘర్షణలకు దిగమని, అవసరం వస్తే మాత్రం పోరాడటానికి వెనకాడమని స్పష్టంచేసింది. మాపై చర్యలకు ప్రతి చర్యలు కూడా ఉంటాయని తెలిపింది. ట్రంప్ ఏకపక్షంగా తీసుకుంటున్న నిర్ణయాలు ఇరుదేశాల ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య చర్చల వాతావరణాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నది. అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడంపై ట్రంప్ ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ సుంకాలు విధిస్తానంటూ హెచ్చరికలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీని రద్దు చేసుకుంటానంటూ బెదిరింపులకు దిగారు. ఈ క్రమంలోనే చైనా దిగుమతులపై అదనంగా మరో 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. నవంబర్ 1 నుంచి ఇవి అమలులోకి వస్తాయని తెలిపారు. చైనా తీసుకునే చర్యలను బట్టి తదుపరి చర్యలు ఉంటాయన్నారు.గతంలోనూ అమెరికా–చైనాల మధ్య వాణిజ్యయుద్ధం జరిగింది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరిగిన వాణిజ్య వివాదం తగ్గించే లక్ష్యంగా ఇరుదేశాల మధ్య చర్చలు కూడా జరిగాయి. ఈ విధంగా ట్రేడ్ డీల్‌కు ఇరుదేశాలు అంగీకరించినప్పటికీ అది కొలిక్కి రాలేదు. ఈ క్రమంలో తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి.


# విద్య కొందరికే ప్రత్యేక హక్కుగా మారకూడదు



**న్యూఢిల్లీ అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విద్య కొందరికే ప్రత్యేక హక్కుగా మారకూడదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదివారం పేర్కొన్నారు. భారతదేశానికి దేశ గొప్ప వైవిధ్యాన్ని ప్రతిబింబించే విద్యా వ్యవస్థ అవసరమని అన్నారు. విద్య కొంతమందికే ప్రత్యేక హక్కుగా మారకూడదని, అది స్వేచ్ఛకు పునాదిగా ఉండాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అభివృద్ధి చెందే ప్రత్యామ్నాయ తయారీ వ్యవస్థను భారత్ నిర్మించాల్సి వుందని, ముందుకు సాగేందుకు పెరూ లేదా అమెరికా భాగస్వామ్యం మార్గం కావచ్చని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. దక్షిణ అమెరికాలోని విద్యార్థులతో సంభాషించిన వీడియోను కూడా జతచేశారు. విద్య విషయానికి వస్తే.. ఉత్సుకతతో, రాజకీయ లేదా సామాజికంగా ఎటువంటి భయం లేదా పరిమితులు లేకుండా బహిరంగంగా ఆలోచించేందుకు మరియు ప్రశ్నలు అడగేందుకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు. విద్య స్వేచ్ఛకు పునాది అని, శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించే, విమర్శనాత్మక ఆలోచనను ప్రోత్సహించే మరియు మన దేశ గొప్ప వైవిధ్యాన్ని ప్రతిబింబించే విద్యావ్యవస్థ భారతదేశానికి అవసరమని ఉద్ఘాటించారు. రాహుల్ గాంధీ పెరూలోని పొంటిఫికల్ కాథలిక్ యూనివర్శిటీ మరియు చిలీ యూనివర్శిటీల్లోని విద్యార్థులలో సంభాషించారని కాంగ్రెస్ పేర్కొంది. విద్య, ప్రజాస్వామ్యం, భౌగోళిక రాజకీయ అంశాలపై మరియు బహుళ ధ్రువ ప్రపంచంలో భారతదేశం నేడు ఎలా ముందుకు సాగాలి అనే అంశంపై సంభాషణల్లో దృష్టి సారించారని పార్టీ తెలిపింది. రాహుల్‌గాంధీ వారం రోజుల పాటు కొలంబియా, బ్రెజిల్, పెరూ మరియు చిలీ దేశాల పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే.

# ఫేక్ న్యూస్ భారత ప్రత్యేకత!..

## హిందువులపై దాడులు జరగలేదు: యూనస్




**న్యూఢిల్లీ, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ సంచలన ఆరోపణలు చేశారు. ప్రస్తుతం భారతదేశానికి ఉన్న ప్రత్యేకతలలో నకిలీ వార్తలు ఒకటి అని విమర్శించారు. ఈ మేరకు అమెరికా మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వ్యాఖ్యలు చేశారు. నిరుడు బంగ్లాదేశ్ ప్రజల తిరుగుబాటుతో ఆ దేశ ప్రధాని పదవి నుంచి షేక్ హసీనా పదవి నుంచి వైదొలిగారు.ఆ సమయంలో అక్కడ చెలరేగిన అల్లర్లలో హిందువులపై దాడులు జరిగాయంటూ పెద్దఎత్తున ప్రచారం జరిగింది. ఈ అంశంపై అమెరికా జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు యూనస్ సమాధానమిస్తూ అవన్నీ తప్పుడు వార్తలని కొట్టిపారేశారు. కొన్నిచోట్ల ఇరుగు పొరుగు మధ్య భూమి వివాదాలు జరిగితే వాటికి కొందరు మత ఘర్షణలుగా ప్రచారం చేశారని మండిపడ్డారు.

# విశ్వగురు స్థానానికి భారత్ చేరుకోవాలి



**కొత్తపల్లి, అక్టోబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రామాలయంలో విజయదశమి ఉత్సవాన్ని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు కరీంనగర్ విభాగ్ కార్యకారిణి పాక మురళికృష్ణ మాట్లాడుతూ, "2025 నాటికి ఆర్ఎస్ఎస్ శతజయంతి పూర్తి కానుంది. జనజాగరణ, హిందూ, యువకుల, ప్రతిష్ట వ్యక్తుల సమ్మేళనాలు విజయవంతం చేయాలి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
ఆయోధ్య రామమందిరం, ఆర్టికల్ 370 రద్దు, రామసేతు రక్షణ వంటి విజయాలను గుర్తుచేశారు.ఆర్ఎస్ఎస్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా నిలిచిందని, స్వయంసేవకులు వివిధ రంగాల్లో సేవలందిస్తున్నారని తెలిపారు.కుల మత భేదాలు లేకుండా పౌర విధులు నిర్వర్తించాలి, స్వదేశీ వస్తువులు వినియోగించాలి, కుటుంబ విలువలు కాపాడుకోవాలి అని సూచించారు.
కార్యక్రమంలో కొత్త సతీష్ రెడ్డి, ఎలిగేటి వంశీకృష్ణ, మెండే మల్లికార్జున్, దీకొండ అన్వేష్, ఎన్నం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.








# రామ్ పోతినేని 'ఆంధ్రా కింగ్ తాలూకా' టీజర్ విడుదల!

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా దర్శకుడు పి. మహేష్ బాబు (మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్) దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే ఈ చిత్రంలో రామ్.. ఒక సూపర్ స్టార్‌కి వీరాభిమానిగా కనిపించనున్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర గారు పోషించిన 'ఆంధ్రా కింగ్' పాత్రకు రామ్ ఎంతటి డైహార్డ్ ఫ్యాన్ అనే అంశాన్ని టీజర్ హైలైట్ చేసింది. రామ్ పోతినేని ఎనర్జీ, మాస్ డైలాగ్స్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్యపాత్రల్లో కనిపిస్తున్నారు.

# రోషన్ కనకాల 'మోగ్లీ' రిలీజ్ డేట్ ఫిక్స్ ..

## రజనీ బర్త్‌డేకు థియేటర్లలో సందడి!



ప్రముఖ యాంకర్ సుమ కుమారుడు, యువ హీరో రోషన్ కనకాల తన తదుపరి చిత్రంగా రూపొందుతున్న 'మోగ్లీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. 'కలర్ ఫోటో' ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామా ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ద్వారా మంచి హైప్ క్రియేట్ చేసింది. తాజాగా, చిత్ర బృందం ఈ చిత్రానికి విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది.'మోగ్లీ' సినిమాను తలైవా రజనీకాంత్ జన్మదినం సందర్భంగా డిసెంబర్ 12న వరల్డ్ వైడ్ థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ మేరకు రోషన్, సందీప్ రాజ్, వైవా హర్ష కలిసి ఓ ఫన్నీ వీడియో ద్వారా రిలీజ్ డేట్‌ను లాక్ చేశారు."మాస్ కీ, క్లాస్ కీ, యూత్‌కి, ఫ్యామిలీ ఆడియన్స్‌కి కూడా బ్లాక్‌బస్టర్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నాం" అని దర్శకుడు సందీప్ రాజ్ పేర్కొన్నారు.ఈ సినిమా కథా నేపథ్యం పూర్తిగా అడవిలో సాగేలా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. లవ్ స్టోరీతో పాటు యాక్షన్ మిక్స్ చేసిన ఈ చిత్రం రోషన్ కెరీర్‌లో డిఫరెంట్ ప్రాజెక్ట్ అవుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో రోషన్ పోలీస్ యూనిఫామ్‌లో కనిపించడం, అడవిలో ఓ మిస్టీరియస్ బ్యాక్‌డ్రాప్ చూపించడం సినిమాపై క్యూరియాసిటీ పెంచింది. ఈ చిత్రంలో రోషన్‌కు జోడీగా సాక్షి సాగర్ మడోల్కర్ నటిస్తుండగా, ఇది ఆమె డెబ్యూట్ మూవీ. వైవా హర్ష మరో ముఖ్య పాత్రలో కనిపించనున్నాడు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తుండగా, మ్యూజిక్ డైరెక్టర్ కాల భైరవ సంగీతం అందిస్తున్నారు.రోషన్ మొదటి సినిమా 'బబుల్ గమ్' ఆశించిన స్థాయిలో ఆడకపోయినా, అతని నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు 'మోగ్లీ' సినిమాతో సరైన హిట్ కొట్టి, టాలీవుడ్‌లో తన స్థానాన్ని దృఢం చేసుకోవాలని ఆశిస్తున్నాడు. మొత్తానికి, అడవిలో సాగే ప్రేమ కథా నేపథ్యంలో 'మోగ్లీ' సినిమా డిసెంబర్ 12న విడుదల కానుండటంతో, రజనీ బర్త్‌డే నుంచే క్రిస్మస్ వరకు బాక్సాఫీస్‌లో మజా మొదలవబోతోంది!

# తల్లైనా తగ్గని వయ్యారం..


## అదరగొట్టిన అందాల అమలాపాల్

అమలా పాల్ ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించింది. ఈ అమ్మడు ఎక్కువగా తమిళం, మలయాళం, తెలుగు సినిమాలతో పాటు కొన్ని హిందీ చిత్రాల్లోనూ నటిస్తుంది. ఈ ముద్దుగుమ్మ 1991 అక్టోబర్ 26న కేరళలోని ఎర్నాకుళంలో మలయాళ క్రైస్తవ కుటుంబంలో జన్మించింది. అమలాపాల్ అసలు పేరు అనఖ.అమలా పాల్ 2009లో మలయాళ చిత్రం నీలతామరతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. తర్వాత తమిళ చిత్రం మైనా (2010) ఆమెకు తమిళనాడు రాష్ట్ర అవార్డును తెచ్చిపెట్టింది. తెలుగులో బెజవాడ (2011)తో ఎంట్రీ ఇచ్చింది అమలాపాల్.ఇద్దరమ్మాయిలతో, నాయక్, వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించింది. ఈ ముద్దుగుమ్మ రన్ బేబీ రన్ (2012), ఒరు ఇండియన్ ప్రణయకథ (2013) చిత్రాలకు SIIMA అవార్డులు, మిలి (2015)కి ఫిల్మ్‌ఫేర్ క్రిటిక్స్ అవార్డు అందుకుంది.ఇటీవల ది గోట్ లైఫ్ (2024)లో పృథ్వీరాజ్ సుకుమారన్ సరసన నటించి మంచి పేరు తెచ్చుకుంది. ఇక అమల పాల్ 2014లో దర్శకుడు ఏ.ఎల్. విజయ్‌ను వివాహం చేసుకుని, 2017లో విడాకులు తీసుకుంది. 2023 నవంబర్‌లో జగత్ దేశాయ్‌ను వివాహం చేసుకుంది.అమలా పాల్ సోషల్ మీడియాలో చురుకుగా ఉంటూ అభిమానులతో తన వ్యక్తిగత, వృత్తి జీవిత విశేషాలను పంచుకుంటుంది. 2024 అక్టోబర్‌లో తన 33వ పుట్టినరోజును బాలిలో జరుపుకుంది. ఆమె గ్లామర్, బోల్డ్ లుక్‌లతో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం తల్లిగా, భార్యగా తన జీవితాన్ని ఆస్వాదిస్తూ సినిమాలకు తాత్కాలిక విరామం ఇచ్చింది.



# నీ అందాలను అలా దాచకే పిల్లా..

## అదిపోయే లుక్‌లో జాన్వీ!



బాలీవుడ్ చిన్నది అతిలోక సుందరి గారాల పట్టీ జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన అందంతో ఎంతో మంది మదిని దోచుకున్న ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన క్యూట్ అండ్ బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తుంటుంది.జాన్వీ కపూర్ ధడక్ సినిమాతో హీరోయిన్‌గా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతో ఈ ముద్దుగుమ్మ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఈ మూవీతో ఈ అమ్మడుకు మంచి క్రేజ్ రావడంతో వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. తక్కువ సమయంలోనే క్రేజీ హీరోయిన్‌గా గుర్తింపు సంపాదించుకుంది.ఇక జాన్వీ కపూర్ జూనియర్ ఎన్టీఆర్ సరసన దేవర సినిమాలో నటించిన విషయం తెలిసిందే. ఈ మూవీతో ఈ బ్యూటీ తెలుగు చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీతో తెలుగులో మొదటి బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకుంది. ఇక సినిమా తర్వాత జాన్వీకి లక్కు కలిసి వచ్చిందనే చెప్పాలి.ఎందుకంటే, ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ క్యూ కట్టడంతో, ప్రస్తుతం ఈ బ్యూటీ వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. టాలీవుడ్ టు బాలీవుడ్ వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ జోష్‌లో ఉంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ సరనస ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా లేత గులాబీ రంగు లెహెంగాలో తన అంద చందాలతో మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో పోస్ట్ చేయడంతో అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.